18 సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 4 ఏప్రిల్ 2025 పేజీలు : 12

## దొడ్డి కొమరయ్యకు ఘన నివాళులర్పించిన సబితాఇంద్రారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్3):

మహేశ్వరం మండల కేంద్రంలో గురువారం దొడ్డి కొమరయ్య 98వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళుర్పించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ..దొడ్డి కొమరయ్య త్యాగాలు నేటి సమాజానికి మార్గ దర్శకమని, ఆయన చూపిన దారిలో నడిచి సమాజ సేవకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చిరు. ఈ కార్యక్రమంలో మండల కురుమ సంఘం అధ్యక్షుడు పొల్కం బాలయ్య, బాల్‌రాజ్, అంబయ్య యాదవ్, పాండు యాదవ్, వెంకటేశ్వర్‌రెడ్డి, మనోహర్, గుత్తి పాండు,చంద్రయ్య పాల్గొన్నారు.

# ఆమెకో లెక్కుంది..!

- ఇస్తే అంతా సరి.. లేదంటేనే గురి
- వ్యవసాయశాఖలో వసూళ్ల పర్వం
- తనిఖీల పేరుతో వసూళ్లు..?
- పైకం లేనిదే ఫైలు కదలదట
- వైరల్‌గా మారిన వీడియోలు
- ఫిర్యాదులు చేసినా చర్యలు శూన్యం





ఫర్టిలైజర్ షాపులో డబ్బులు తీసుకుంటున్న సదరు అధికారిణి

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 03) : ఇక్కడ ఆ అధికారిణికో లెక్కుంది... ఆ లెక్క సరిపెడితే అంతా సక్రమమే.. లేదంటే అక్రమమేనట. ప్రభుత్వం ఇచ్చే టార్గెట్‌లను అదునుగా చేసుకుని సొంత అచీవ్‌మెంట్‌లు పూర్తి చేసుకుంటూ ఇబ్బందులకు గురిచేస్తుందనేది ఆ అధికారిణిపై ప్రదాన ఆరోపణ. దశాబ్దకాలం పైగా షాద్‌నగర్ డివిజన్ వ్యవసాయ శాఖలో ఉద్యోగం వెలగబెడుతున్న సదరు అధికారిణి తీరుపై గతంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. అయినా ఆ అధికారిణి తీరులో మార్పు రాలేదు సరికదా మరింత ఉత్సాహంతో వసూళ్ల పర్వానికి తెరలేపిందనే విమర్శలున్నాయి.

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ డివిజన్‌లో వ్యవసాయాదికారిగా పనిచేస్తున్న అధికారిణిపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లడవుతున్నాయి. విది నిర్వహణలో బాగంగా ఉన్నతాధికారుల నుండి ప్రతి వారం ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేయాలని ఓ లిస్టు సదరు అధికారినికి అందుతుంది. ఆ లిస్టును తీసుకుని సంబందిత దుకాణాల్లో తనిఖీ చేసి రికార్డు లో సంతకం చేయవలసి ఉంటుంది.

మిగతా 2లో

## పదేండ్ల కెసిఆర్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందింది

★ప్రభుత్వ భూములు అమ్మేందుకే ముఖ్యమంత్రి అయ్యారా : మాజీ మంత్రి హరీష్ రావు






కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 03): తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ పదేండ్ల పాలన లో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ సుభిక్షంగా, ప్రశాంతంగా ఉండే దని, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఏడాదిన్నర పాలనలో

మిగతా 2లో

## ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం... ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ గౌతం పోట్రు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03)ః ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని లబ్ధిదారులందరూ వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ గౌతం పోట్రు తెలిపారు. గురువారం శామీర్‌పేట మండల పరిధిలో గల రేషన్ దుకాణం (షాప్ నెంబర్ 3312025)లో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను ఇన్‌చార్జ్ సివిల్ సప్లై అధికారి సుగుణ బాయి తో కలిసి ఆయన పరిశీలించారు. కలెక్టర్, శామీర్‌పేట రేషన్ షాప్ పరిధిలో లబ్ధిదారుల సంఖ్య, రేషన్ సరుకుల సరఫరా వివరాలు, నెలవారీ పంపిణీ పరిస్థితి, సరుకుల రిజిష్టర్ల నిర్వహణ వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. అదనంగా, బియ్యం పంపిణీకి ఉపయోగించే ఫింగర్ ప్రింట్ స్కానర్‌ను, స్కానర్ రసీదులను, తూకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యం అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక పథకాన్ని ప్రారంభించింది. అందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలి, అని సూచించారు. అలాగే, జిల్లా వ్యాప్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం అందుబాటులో ఉంటుందని, అందువల్ల కార్డుదారులు రేషన్ దుకాణాలకు వచ్చి తమ సరుకులను తీసుకోవాలని తెలిపారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని, సన్న బియ్యం పంపిణీలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని డీలర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు సంయుక్త, స్మృతి, సంబంధిత అధికారులు, డీలర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో సన్న బియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

- అర్హులైన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం
- రూ.120 కోట్లతో కోటపల్లి ప్రాజెక్టు అభివృద్ధి
- కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు అమలు
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



పెద్దేముల్ , మేజర్‌న్యూస్(ఎప్రిల్ 03 ):

దేశంలో సన్న బియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హజరై సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. తాండూరు నియోజక వర్గంలోని పెద్దేముల్, యాలాల, బషీరాబాద్, తాండూరు మండలాల్లో సుమారు 2,31,260 మంది లబ్ధిదారులకు నెలకు దాదాపుగా 1500 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణి చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నెలకు ఆరు కిలో సన్న బియ్యం అందచేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం పై ఆర్థిక భారం పడుతుందని తెలసిన ప్రజలకు మేలు చేయాలన్న ఉద్దెశంతో ప్రజా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందన్నారు.

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
శుక్రవారం
4 ఏప్రిల్ 2025

## దేశంలో సన్న బియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

**మొదటిపేజీ తరువాయి...** సన్నరకం వడ్లు పండించిన రైతులకు క్వింటాళ్లుకు రూ.500 బోనస్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతురెడ్డి ఇవ్వడం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన అమీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ప్రభుత్వానికి దక్కిందన్నారు.అర్హులైన లబ్దిదారులకు రేషన్ కార్డులతో పాటు ఇండ్లు కూడ పంపిణి చేయడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులో ఉన్నా ఉచిత బస్సు, 200 యూనిట్ల విద్యుత్, నిరుపేదలకు సన్న బియ్యం,రూ.500లకు గ్యాస్‌తో పాటు పలు పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. కోటపల్లి ప్రాజెక్టు అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రూ.120 కోట్ల నిధులు మంజురు చేయడం జరిగిందన్నారు. చివరి ఆయకట్టు వరకు నీరు అందేల తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తాండూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బాల్‌రెడ్డి, పెద్దేముల్ జడ్పీటీసీ సభ్యుడు ధారాసింగ్, కోటపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఆంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డిలు మాట్లాడుతూ మనోహర్‌రెడ్డి అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే మనోహర్‌రెడ్డి అన్నారు. గత 10ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో జరుగని అభివృద్ధి కాంగ్రెస్ వచ్చిన ఏడాది పాలనలో కోట్ల రుపాయలతో గ్రామాలు అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ మాజీ అధ్యక్షురాలు శోభరాణి, పెద్దేముల్ ఎమ్మార్వో వెంకటేష్‌ప్రసాద్ ,మండల పార్టీ అధ్యక్షులు గోపాల్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు కోమ్ము గోపాల్‌రెడ్డి, దాసరి నర్సిములు, జిల్లా యువ నాయకుడు మైపాల్‌రెడ్డి, తట్టెపల్లి పీఏసీఎస్ డైరక్టరులు ఉప్పరి మల్లెశం, నరేందర్, ఇందూరు మాజీ సర్పంచ్ ప్రకాశం, మైనార్టీ సెల్ నాయకుడు రియాజ్ , పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం డైరక్టర్ కోహీర్ రవి శంకర్ , మండల వర్కింగ్ ప్రసిడెంట్ ప్రవీన్‌కుమార్, యువ నాయకుడు ఇందూరు మహేష్, మైపూస్‌తో పాటు పలు గ్రామాల డీలర్‌లు ఉపేందర్, ఆంజప్ప, నందు, గోపాల్‌రెడ్డి, ఇస్మాయిల్, ముస్తాఫా, రాచయ్య, శ్రీను, శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

★ మాదిగ జేఏసీ నియోజకవర్గ అద్యక్షుడు కంబాలపల్లి భాస్కర్
★ ఆరుట్లలో నీరు అందక ఎండిపోయిన వరిచేలను పరిశీలించిన భాస్కర్



మంచాల, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03) : మండల వ్యాప్తంగా ఎటు చూసినా కరువు విలయ తాండవం చేస్తోందని , బోర్లు ఇంకిపోయి, చెరువులు ఎండిపోయి దిక్కుతోచని స్థితిలోఉన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాదిగ జేఏసీ నియోజకవర్గ అద్యక్షుడు కంబాలపల్లి భాస్కర్ డిమాండ్ చేశారు. మండలంలోని ఆరుట్ల గ్రామంలో నీరు అందక ఎండిపోయిన వరి చేలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో నీళ్లు లేక బోర్లు వేయించుకున్న కూడా నీళ్లు అందే పరిస్థితి లేదన్నారు. మండలంలో ఎటు చూసినా చెరువులు ఎండిపోయి, పంటలన్ని ఎండిపోతున్నాయని తెలిపారు. ప్రభుత్వం మంచాల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి శివన్నగూడ ప్రాజెక్టును నింపి మంచాల మండలానికి సాగు నీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోగు వినోద్ కుమార్, తంగడపల్లి నరేందర్ గౌడ్, మంద నారాయణ రెడ్డి, చెరకు ఐలయ్య, కందిమల్ల మల్లారెడ్డి, చెరుకు మహేష్, గోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పున్నం రాజు, జంగారెడ్డి, నూకం సత్తయ్య తదితరులు ఉన్నారు.

## 11వ తేది తైబజార్ వేలం..

మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 3): మణికొండ మున్సిపల్‌లోని తై బజార్ వేలం ఆ నెల 11వ తేదిన వేలం వేస్తున్నామని కమిషనర్ ప్రదీప్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తై బజార్ వేలం పాటకు సంబంధించి పాల్గొన దలచినవారు ఈ నెల 10వ తేది వరకు మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ విభాగంలో సందీప్ రెవిన్యూ ఇన్స్పెక్టర్‌ని కలిసి 2500నగదును కాని డిడి రూపంలోగాని చెల్లించి పోందిన ధరఖాస్తులు నియమావళిని చదవిపూర్తి స్థాయిలో బర్తీ చేసి 1లక్ష చెల్లించి వేలం పాటలో పాల్గొనుటకు ఆసక్తి గల అభ్యర్థులు ధరఖాస్తు చేసుకొవాలని అన్నారు. వేలం పాట 11వ తేదిన ఉంటుందని అన్నారు.

# ఆమెకో లెక్కుంది..!



Office of the
District Agriculture Officer
Ranga Reddy District,
dt.3.5.2024.

No.Estt.I/477/2024 MEMO

Sub: Estt.I - Complaint against Smt.P.Sirisha, MAO, Keshampet Mandal - Stringent action against her - Requested by people of Keshampet Mandal - Reg.

Ref: 1. People of Keshampet Mandal Lr No.Nil Dt.24.4.2024.

While enclosing the complaint letter received from the People of Keshampet Mandal with serious allegations against Smt.P.Sirisha, MAO Keshampet, the Assistant Director of Agriculture, Shadnagar is instructed to inquire into the matter and submit a detailed report immediately.

District Agriculture Officer,
Ranga Reddy District.

To
The Assistant Director of Agriculture(R), Shadnagar for information.

విచారణ చేసి నివేదిక పంపాలని ఉన్నతాధికారులు ఏడిఏకి పంపిన మెమో

**మొదటిపేజీ తరువాయి...** ఇదే అంశంలో సదరు అధికారిని దుకాణ యజమానుల నుండి డబ్బులు వసూలు చేస్తూ అక్రమార్జనకు తెరలేపుతున్నారని ఆ మండలంలో భ హిరంగానే విమర్శలు వెల్లడవుతున్నాయి. ఇలా అధికారిణి తీరు కారణంగా విసిగిపోయిన ఫర్టిలైజర్ దుకాణాల యజమానులు, ప్రజలు సదరు అధికారిణిపై గత ఏడాది జిల్లా ఉన్నతాధికారులకు పీపుల్స్ ఆఫ్ కేశంపేట పేరుతో ఫిర్యాదు చేశారు. అయితే వారి ఫిర్యాదు మేరకు జిల్లా వ్యవసాయాదికారి విచారణ చేసి పూర్తి వివరాలతో నివేదిక వెంటనే ఇవ్వాలని షాద్‌నగర్ అగ్రికల్చర్ ఏడిని గత ఏడాది మే నెలలో ఐ/477/2024 ద్వారా మెమోను జారీ చేసి ఆదేశించారు. 11 నెలలు కావస్తున్నా జిల్లా అధికారి జారీ చేసిన మెమోకు సమాదానం ఇవ్వకుండా షాద్‌నగర్ ఏడిఏ మౌనంగా ఉండటం వెనక ఆంత ర్యం ఏమిటనే ప్రశ్నలు వెల్లడవుతున్నాయి.

**వైరల్ అయిన వీడియో ...!**

సదరు అధికారిణి వేదింపులు తట్టుకోలేక ఫర్టిలైజర్ దుకాణదారులు లబోదిబోమంటున్నారు. ఈ నేపథ్యంలోనే షాపు తనిఖీకి వచ్చిన తరువాత దుకాణంలో ఉన్న రిజిష్టర్‌లో సంతకం చేసి తమ వద్ద సదరు అధికారిణి డబ్బు వసూలు చేసుకుపోయిన వీడియోలను బయటకు వేశారు. సదరు ఫర్టిలైజర్ దుకాణంలో సిసి కెమెరాలు ఉన్న విషయాన్ని గమనించని సదరు వ్యవసాయ అధికారిణి దర్జాగా వారి నుండి డబ్బులు వసూలు చేసుకు పోయే దృశ్యాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం వ్యవసాయాదికారిణి దుకాణదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్న వీడియో మండలంలోని సామాజిక మాద్యమాల్లో వైరల్ గా మారింది.

**ప్రత్యేకాదికారిగానూ చేతివాటం..!**

కేశంపేట మండలంలోని కాకునూర్, కొండారెడ్డిపల్లి గ్రామాలకు సదరు ఆధికారిణికి ప్రత్యేకాధికారిగా ఉన్నతాదికారులు బాద్యతను అప్పగించారు. పంచాయితీ కార్యద ర్శులను సమన్వయం చేసుకుంటూ గ్రామాల అభివృద్ధి, ప్రజల మౌళిక సౌకర్యాలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవలసిన బాధ్యత సదరు ప్రత్యేకాధికారిపై ఉంటుంది. ఈ విషయంలో తాను గ్రామాలకు రావాలంటే కారు ఇందనం ఖర్చులు భరించాల్సిందేనని పంచాయితీ కార్యదర్శులకు హుకుం జారీ చేయడంతో వారు చేసేదేమి లేక చెప్పినట్లు చేసుకుంటూ పోయారు. ఈ విషయం కాస్త భహిర్గతం కావడంతో ఎమ్మెల్యేతో అధికారుల రివ్యూ అనంతరం సదరు అదికారిని నిలదీశారు. దీంతో ఆ డబ్బులను తిరిగి ఇచ్చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా మండల మహిళా సమాఖ్యకు సంబందించి మంజూరైన ఫర్టిలైజర్ దుకాణాల వ్యవహారంలో కూడా ఇష్టారాజర్యంగా వ్యవహరించి కాలయాపన చేసినట్లు తెలుస్తుంది.

### గతంలో పలుమార్లు హెచ్చరించాం-ఏడిఏ రాజారత్నం



సదరు అదికారిణిపై వస్తున్న విమర్శలు, ఆరోపణలపై షాద్‌నగర్ అగ్రికల్చర్ ఏడి అధికారి రాజారత్నంను మేజర్‌న్యూస్ వివరణ కోరగా గతంలో వ్యవసాయాదికారిపై వచ్చిన ఆరోపణల నేపద్యంలో పద్దతి మార్చుకోవాలని పలుమార్లు హెచ్చరించినట్లు తెలిపారు. జిల్లా వ్యవసాయాదికారి నుండి వచ్చిన మెమో తన దృష్టిలో లేదని ఫైల్‌లు తనిఖీ చేసి పూర్తి స్థాయి నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తానని తెలిపారు.

### మాకొద్దీ వ్యవసాయాదికారిని – కేశంపేట మాజీ సర్పంచ్ యెన్నం శ్రీధర్ రెడ్డి



కేశంపేట మండల వ్యవసాయాదికారిని చేస్తున్న పనులపై గ్రామస్థులు, రైతులు, ఫర్టిలైజర్ దుకాణాల యజమానులు ఇబ్బంది పడుతున్నారని, ఈ విషయంలో ఎంతో మంది తనతో మొర పెట్టుకున్నారని కేశంపేట గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం శ్రీదర్ రెడ్డి తెలిపారు. పూర్తిగా వ్యవసాయ ఆదారిత ప్రాంతమైన కేశంపేట మండలంలో ఇలాంటి అధికారిని పనితీరు కారణంగా ప్రతి ఒక్కరు సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజలకు జవాబుదారి విదానం లేకుండా కేవలం డబ్బు సంపాదనే ద్యేయంగా పనిచేస్తున్న ఇలాంటి అధికారిణి మాకొద్దని వారు అంటున్నారు.

## పదేండ్ల కెసిఆర్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందింది



**మొదటిపేజీ తరువాయి...** రాష్ట్రమంతా ఆగమాగం.. సగం సగం పాలన కొన సాగుతుందని మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. కడ్తాల్ మండలంలోని బోయిని గుట్ట తండాలో జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, గిరిజనుల ఆరాధ్య దైవం గురువు సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాలను మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌రెడ్డి, తెలంగాణ ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌లతో కలిసి హరీష్‌రావు ప్రారంభించారు. అనంతరం తాండ సమీపంలో మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో హరీష్ రావు మాట్లాడుతూ బీసీలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని కోరుతూ ఢిల్లీలో నిర్వహించిన మహా ధర్నాకు పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ముఖం చాటేసారని తమ నాయకుడు రాహుల్ గాంధీని ఒప్పించలేని రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇప్పించడానికి కేంద్రాన్ని ఎలా ఒప్పిస్తాడని హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి కి తిట్లు తప్ప పనికి వచ్చే మాటలేవి మాట్లాడడం లేదని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల్లో అసెంబ్లీ బయట అబద్ధాలు తప్ప నిజం ఎప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడారని ఆయన అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ భూములు హెచ్ సి యు యూనివర్సిటీకి చెందిన భూములు అమ్ముకునేందుకు సీఎం అయ్యారా అని ప్రశ్నించారు. యూనివర్సిటీ ఆవరణలో ఉన్న పచ్చని చెట్లను నరకడం ఏమిటి అని ప్రశ్నించారు. మూసి రివర్ సుందరీకరణ పేరుతో పేదవారి ఇండ్లను కూల్చడం తప్ప అభివృద్ధి ఎక్కడ కనిపించడం లేదన్నారు. ఫోర్త్ సిటీ ఎవరికోసం నిర్మిస్తున్నారో ఎవరి లాభం కోసం ఇదంతా చేస్తున్నావని ప్రశ్నించారు. ఏడాదిన్నర పాలనలో రేవంత్ రెడ్డి కుటుంబం ఆదాయం పెరిగింది తప్ప పేదల ఆదాయం ఏమత్రం పెరగలేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో లూటీ లేదా లాటి రాజ్యం నడుస్తుందని విమర్శించారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రావడానికి ఒక్క మైసిగండి మైసమ్మ తప్ప అన్ని కులాలకు చెందిన దేవుళ్లపై ఒట్టు పెట్టారని హరీష్ రావు అన్నారు. గిరిజనులకు బంజారా భవన్ 500 జనాభా కలిగిన గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్ దే నని అన్నారు. ఎస్టీలకు పది శాతం రిజర్వేషన్లు కల్పించారని బంజర హిల్స్ లో బంజారా భవన్ కట్టించారన్నారు. సేవాలాల్ జయంతిని అధికారికంగా జరిపిన ఘనత కేసీఆర్ దే అన్నారు. రాష్ట్రంలో గిరిజనులకు ఒక్క మంత్రి కూడా లేదని ఎద్దేవా చేశారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రైతన్నలకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని సగం మందికే చేశారని గుర్తు చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా తులం బంగారం కోసం నిరుపేద మహిళలు ఎదురుచూస్తున్నారని రైతుబంధు బంద్‌అయిందని గుర్తు చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ పేటలో మహిళపై జరిగిన అత్యాచారం చాలా బాధాకరమైన విషయమని ప్రజా పాలనలో ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు ఎక్కడ రక్షణ ఉందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా, మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, , మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, వెల్దండ మాజీ జడ్పిటిసి విజితా రెడ్డి, కర్కల్‌పహాడ్ మాజీ ఎంపిటిసి లచ్చిరామ్ నాయక్,బిఆర్ఎస్ నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు వై సత్యం, నర్సింహ, సిఎల్ శ్రీనివాస్ యాదవ్, నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, జోగు వీరయ్య, అంజియా నాయక్, లాయఖ్ అలీ, పరమేష్, వినోద్, కరాటే రాజు, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్, గోపాల్, సాబేర్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తి సమాజానికి మార్గదర్శనం...

★మాజీ చైర్మెన్ చంద్రా రెడ్డి ★తెలంగాణ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్యకు ఘన నివాళి



కీసర, మేజర్ న్యూస్ (ఏప్రిల్,03):నాగారం మున్సిపాలిటీ సత్యనారాయణ కాలనీలో కురుమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య 98వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి కొమరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమం, రైతాంగ పోరాటాలకు దొడ్డి కొమరయ్య త్యాగం చిరస్మరణీయం. ఆయన పోరాట స్ఫూర్తి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నంరాజు సురేష్, కురుమ సంఘం అధ్యక్షుడు జెన్నేయా దగిరి, ప్రధాన కార్యదర్శి నోముల నాగరాజు కురుమ, సలహాదారుడు చిన్నం భాస్కర్ కురుమ తదితరులు పాల్గొన్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై దొడ్డి కొమరయ్య సేవలను స్మరించుకున్నారు.

### తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక దొడ్డి కొమురయ్య : ఝాన్సీ రాణి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో గురువారం దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు. ఆయన జీవిత చరిత్ర, వెనుకబడిన తరగతుల కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కుర్మ సంఘం అధ్యక్షుడు చీర మల్లేశ్, రాష్ట్ర కుర్మ సంఘం ఉపాధ్యక్షుడు గూదే ఎల్లయ్య, యువజన అధ్యక్షులు చీర వినోద్, మల్యాల మహేష్, సహాయ అభివృద్ధి అధికారులు ముజాహిద్, రాజేశ్వర్, బీసీ వెల్ఫేర్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అధికారులను హాజరైన వారు ప్రశంసించారు.

# సన్నబియ్యం...పేదల హర్షం...- ప్రారంభమైన సన్నబియ్యం పంపిణీ



పరిగి, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 03): పేదల ఇళ్లలో సన్న బియ్యం తినడం అంటే ఏదో ఒక పండుగ రోజు ఒక కిలో కొనుగోలు చేసుకుని వండుకుని తినే కుటుంబాలు చాలా ఉంటాయి. అలాంటి కుటుంబాలకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఆనందాలు నింపుతుందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సన్నబియ్యం కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న పేదల కల నెరవేరింది. రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రంగా దేశ చరిత్రలో తెలంగాణ నిలిచింది.

★సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే టి ఆర్ ఆర్....

రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీని అట్టహాసంగా ప్రారంభించారు. పరిగి. నియోజక వర్గంలోని పూడూరు, పరిగి మండలం, పరిగి పట్టణం లో గురువారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాం మోహన్ రెడ్డి లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....సన్న బియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం అని కొనియాడారు. సన్న బియ్యం వల్ల రాష్ట్రంలో ప్రభుత్వానికి అదనంగా భారం పడినప్పటికీ పేదల సంక్షేమం పట్ల ఉన్న నిబద్ధతతో ప్రభుత్వం బరిస్తోందన్నారు. ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తుల ఆధారంగా త్వరలోనే అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డులను అందించనున్నట్టు చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఆ కొత్త పింఛన్లు ఇవ్వకుండా ప్రజలను దగా చేసిందని అన్నారు. సన్న వడ్ల పంటలను ప్రోత్సహించేందుకు క్వింటాలకు రైతులకు రూ.500 బోనస్ చెల్లించడం జరుగుతుందని చెప్పారు. దశలవారీగా ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చుతామని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ఉచిత కరెంటు, రూ. 500 కే గ్యాస్, సన్న బియ్యం పంపిణీ, రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల వంటి స్కీములను అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి పంతులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి వైఫ్ చైర్మన్ అయూబ్ జిల్లా, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, పరిగి పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ పవర్, మల్లేష్, పాలాద్రి శ్రీనివాస్ గుప్తా, దండు అశోక్, చిన్న నరసింహులు, రాజ పుల్లారెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పేదల కోరిక నెరవేరింది



ఎమ్మెల్యే టి. రాంమ్మోహన్ రెడ్డి...

రేషన్ షాపుల్లో ప్రభుత్వం సన్నబి య్యం పంపిణీ చేయడంతో పేదలకు. ఎంతో ప్రయోజనం ఉంటుంది. భూమి లేని పేదలకు సన్నబియ్యం తినాలని కోరిక ఉంటుంది అలాంటి కోరికను ప్రభుత్వల నెరవేరుస్తోంది. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్ని ఒక్కొక్కటిగా అమలు చేస్తుంది.

### సన్న బియ్యం పంపిణీ శుభపరిణామం



గణేమోని శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు. పరిగి

సన్న బియ్యం సరఫరా చేయడం శుభపరిణామం.. గతంలో సరఫరా చేసిన దొడ్డు బియ్యాన్ని ప్రజలు తినలేక అమ్ముకునేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి ఉండకపోవచ్చు. పేద, మధ్యతరగతి ప్రజలు సన్నబియ్యాన్ని అమ్ముకునే పరిస్థితి ఉండదు.

### చాలా సంతోషంగా ఉంది



ఎర్రగడ్డ పల్లి అనసూజ. మాజీ కౌన్సిలర్. పరిగి.

ప్రభుత్వం సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయడం సంతోషంగా ఉంది. పేదల కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం హర్ష ణీయం. బియ్యంలో నూకలు ఎక్కువగా ఉం డకుండా చూడాలి. పేదల కల నెరవేరు స్తున్న ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

## పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది

★ ధనికులు తినే బియ్యం ను ఉచితంగా పేదలకు ఇస్తున్నాం ★ తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు ధనికులు తినే బియ్యన్ని పేదలకు ఉచితంగా అందిస్తున్నాం అని ఆయన చెప్పారు. తాండూరు పట్టణంలోని 8వ వార్డు రాజీవ్ కాలనిలో, పాత తాండూరులోని 17వ వార్డులో గురువారం నాడు సన్నబియ్యం ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని సన్నబియ్యం పంపిణీ కి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. తాండూరు నియోజకవర్గం లో రెండు లక్షల ముప్పై ఒక్క వెయ్యి రెండు వందల అరవై మంది లబ్ధిదారులకు నెలకు దాదాపుగా 1500మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ను ఉచితంగా అందిస్తాం అని చెప్పారు. ప్రతి నెల ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా బియ్యం ను ఇస్తాము అని అన్నారు. త్వరలో సన్న బియ్యం తో పాటు తొమ్మిది రకాల సరకు లతో కూడిన రేషన్ కిట్టు ను ప్రారంభం చేయబోతున్నట్లు పేర్కొన్నారు. దింతో సామాన్య ప్రజలకు నెలకు వేలాది రూపాయలు అదా అవుతుంది అని అన్నారు. గతంలో పేద ప్రజలు సన్న బియ్యం తినాలంటే ఎన్నో బ్బందులు పడ వాల్సి వచ్చేది అని అన్నారు. ప్రభుత్వం పై ఇంతో ఆర్థిక భారం పడిన పేదల కోసం సీఎం ముందుకు సాగుతున్నారు అని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, నేతలు డాక్టర్ సంపత్ కుమార్, అభిబ్ లాల, ప్రభాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు సీఎం, తో పాటు ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్ర పటానికి పాల భిషేకం చేశారు.

### ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

-ఉప్పల్ ఎమ్మెల్యే

కాప్రా:మేజర్ న్యూస్ : వంపుగూడలో నిర్మించ తలపెట్టిన బంగారు మైసమ్మ ఆలయాభివృద్ధికి నావంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.

# ధ్రువపత్రాల కోసం తాహసిల్దార్ కార్యాలయం ముందు ప్రజల పడిగాపులు

★ పొంతన లేని సమాధానం చెబుతూ ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులు ★ 15 రోజులు దాటిన కులం, ఆదాయం సర్టిఫికెట్లు రాని వైనం



ధారూర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువత ఉపాధి కోసం ప్రవేశపెట్టిన పథకానికి మంచి స్పందన వస్తుంది. ప్రభుత్వం రాయితీతో కూడిన యూనిట్లు మంజూరు చేయడంతో నిరుద్యోగ యువత ఆసక్తి చూపుతున్నారు. ఏదైనా ఒక ఉపాధి మార్గంతో తమ సొంత కాళ్లపై నిలబడాలన్న ఆశతో దరఖాస్తు చేస్తున్నారు. అయితే ఈ పథకం దరఖాస్తు చేసుకునేందుకు యువత అవసరమైన సర్టిఫికెట్లు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ పథకం కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు కు కులం,ఆదాయం సర్టిఫికెట్లు జతపరచాలని చెప్పింది. దీంతో ప్రజలు సర్టిఫికెట్ల కోసం మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకొని, ఆ దరఖాస్తులను తాసిల్దార్ కార్యాలయంలో ఇవ్వగా 15 రోజులు గడుస్తున్నా తహసిల్దార్ కార్యాలయంలోని సిబ్బంది నిర్లక్ష్యంతో పనులు జరగడం లేదు. దీంతో ప్రజలు తమ సొంత గ్రామాల నుండి పనులు వదిలి పెట్టుకొని తహసిల్దార్ కార్యాలయానికి వచ్చి చెట్ల కింద పడి కాపులు కాస్తున్నారు. మరికొందరు దరఖాస్తుదారులు మా సర్టిఫికెట్లు ఎప్పుడు వస్తాయని సిబ్బందిని ప్రశ్నించడంతో వారు మాకు తెలవదని కంప్యూటర్ ఆపరేటర్ లేదని, సైట్ రావడం లేదని నిర్లక్ష్యపు సమాధానాలు చెప్పడంతో ప్రజలు నిరాశతో తిరిగి తమ గ్రామాలకు వెళ్ళిపోతున్నారు. మరోవైపు పథకానికి గడువు ముగుస్తుందని మరికొందరు తాసిల్దార్ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. పథకానికి గడువు ఈనెల 14 వరకు పొడగించినా కూడా ఇంకా తమ సర్టిఫికెట్లు రాకపోవడంతో యువత పథకాన్ని కోల్పోతామేమోనని తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుచున్నారు.

NOTICE
IN THE COURT OF
HON'BLE, I ADDL. JUNIOR
CIVIL JUDGE,
AT HAYATNAGAR
O.S. No. 190 OF 2025

Between:
Saleha Begum and others ...Plaintiffs
AND
The State of Telangana Rep. by its District collector Ranga Reddy &others ...Defendants
To,
All Concerned

Please take notice that the above-said O.S. has been filed by the Plaintiffs praying the Hon'ble Court for declaration of legal heirs of Late Shaik Ibrahim. The Hon'ble Court has posted the above-said matter on 11.04.2025 for your appearance and objection if any. Please appear at 10:30 A.M. before the above-mentioned court on 11.04.2025 with any objections failing which the above-mentioned matter will be decided in your absence and on merits.

(By Order of Hon'ble Court)
Sd/- P. Achut Rama Shastry,
Advocate
H-No: 3-6-117, Flat No.407,
Himachandra Apartment,
Road No.18, Himayat Nagar,
Hyderabad-500029.
9000009840

సూర్య
www.suryaa.com
శుక్రవారం
4 ఏప్రిల్ 2025

## ప్రతి పేదవాడు సన్న బియ్యం తినాలనేది ప్రభుత్వ ఆకాంక్ష : ఎమ్మెల్యే కాలే యాదయ్య








శంకర్పల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 3) తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవాడు సన్న బియ్యం తో అన్నం తినాలనేదే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆకాంక్షా అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం రోజున శంకర్పల్లి పట్టణ కేంద్రంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం ను పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఎందరో ముఖ్యమంత్రులు పేద ప్రజలకు దొడ్డిబియాన్ని ఉచితంగా పంపిణీ చేశారని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పేదవాడు, అందరితో సమానంగా సన్న బియ్యంతో అన్నం తినాలని ఉచితంగా ,రేషన్ కార్డు కలిగి, అందులో ఉన్న ప్రతి వ్యక్తికి ఆరు కిలోల సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంపై ఎన్నో కోట్ల రూపాయల అదన భారం పడుతున్న, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల కోసం ఆలోచిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ బాలకృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, నాయకులు ప్రవీణ్ కుమార్, చంద్రమౌళి, పాండురంగారెడ్డి, కురుమ వెంకటేష్, రామ్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రఘునందన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తా

▸▸ ప్రాథమిక పాఠశాలకు బెంచీలు పంపిణీ ▸▸ మాజీ సర్పంచ్ శశికళ శేఖర్



కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 03) : నిరుపేద విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తా అని గంగన్న గూడ మాజీ సర్పంచ్ శశికళ శేఖర్ అన్నారు. గురువారం కొందుర్గు మండల పరిధిలోని గంగన్నగూడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కూర్చోవడానికి బెంచీలు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల కోసం గ్రామానికి చెందిన గొల్ల లక్ష్మమ్మ శివయ్య దాతలు ముందుకు వచ్చి 13 బెంచీలను పాఠశాలకు అందజేశారు. అనంతరం మాజీ సర్పంచ్ శశికళ శేఖర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో శ్రద్ధగా చదివి పాఠశాలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకరావాలని అన్నారు. విద్యార్థుల అభివృద్ధి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు. పాఠశాల ప్రదానోపాద్యాయులు శిరిష దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ చెంద్రకళ, పంచాయితి కార్యధర్శి సుమలత, పాఠశాల ఉపాద్యాయులు మానస తూంపల్లి మాజీ వార్డు మెంబర్ సత్యనారాయణరెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గోన్నారు.

## సెంట్ జోసెఫ్ పాఠశాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

★రాత్రి వేళలలో విద్యార్థులతో ప్రచారం ★ఎంఈవోకు వినతిపత్రం అందించిన ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 03): ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న సెంట్ జోసెఫ్ పాఠశాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారి నర్సింహకు ఏబీవీపీ నగరశాఖ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...కందుకూరు మండలం నేదునూరులో గల సెంట్ జోసెఫ్ పాఠశాల యాజమాన్యం నిబంధనలు తుంగలో తొక్కుతూ, విద్యను వ్యాపారంగా చేసుకుని, అమాయకమైన తల్లిదండ్రులను మోసం చేస్తూ రాత్రి వేళలలో విద్యార్థులతో ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఒంటి పూట బడులు నడుస్తున్న బుధవారం రాత్రి 8: 30 గంటలకు కందుకూరు మండల కేంద్రంలో వీధుల గుండా, శ్రీశైలం ప్రధాన జాతీయ రహదారిపై పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ప్రచారం చేస్తున్నారన్నారు. సీబీఎస్ఈ అనుమతులు లేకున్న ప్రచారం చేసుకుంటు త ల్లిదండ్రులను మోసం చేస్తున్నారని, విద్యార్థుల భవిష్యత్‌తో ఆటలాడే సెంట్ జోసెఫ్ పాఠశాల చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎంఈవోను కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి డిల్లి బాను ప్రసాద్, టౌన్ జాయింట్ సెక్రటరీ అమరేందర్, వీరపట్నం జిల్లా హస్టల్ కన్వీనర్ జ్యోతిప్రసాద్, పూర్వ ఏబీవీసీ కార్యకర్తలు డిల్లీ అనిల్, స్థానిక యువకులు తాళ్ల నరేందర్, సాయిబాబ, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ సిటిలో కోసం ఉద్యమం చేస్తాం

జేఏసీ ఛైర్మన్ ఒత్తుల రఘుపతి



మహేవ్వరం,మేజర్‌న్యూస్( ఏప్రిల్ 3): మహేవ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటిలో కలిపే వరకు ఉద్యమం చేస్తామని జేఏసీ చైర్మన్ ఒత్తుల రఘుపతి అన్నారు.గురువారం మండలం కేంద్రంలో ఫ్యూచర్ సిటిలోకలపాలని సమీక్ష సమావే శం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అన్ని రాజకీయ పార్టీల నాయకులతో కలసి పోరాటం ఉదృతం చేస్తామని తెలిపారు.అన్ని గ్రామల నుండి ఈ నెల 7న కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కడారి జంగయ్య యాదవ్, జర్నలిస్టులు యాదగిరిరెడ్డి,జగన్‌రెడ్డి,చంద్రయ్య, రాజునాయక్, ఆంధ్యనాయక్,మనోహర్, నర్సింహ్మయాదవ్,దత్తు నాయక్,రమేష్,పాండు తదితరులు పాల్గొన్నారు.

## ముద్విన్ ప్రశాంతంగా కల్లుగీత పారిశ్రామిక సహకారసంఘం ఎన్నికలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 03): కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామంలో గురువారం ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్ ఆధ్వర్యంలో కల్లుగీత పారిశ్రామిక సహకారసంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా ఎక్సైజ్‌శాఖకు చెందిన నాగిరెడ్డి, ఎక్సైజ్ సి.ఐ బద్యానాథ్ చౌహాన్‌లు ఎన్నిక కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎన్నికలో పదిమంది సభ్యులతో కూడిన రెండు ప్యానెల్స్ పాల్గొనగా దు మంది సభ్యులైన పి. యాదయ్య కల్లుగీత పారిశ్రామిక సహకారసంఘం అధ్యక్షుడిగా,సి. పురుషోత్తం ఉపాధ్యక్షుడిగా, జె. శ్రీను ప్రధాన కార్యదర్శిగా ఎన్నికవ్వగా సభ్యులుగా డి. యాదయ్య, బి. రాములు ఎన్నికయ్యారు.ఈ కార్యక్ర మంలో కడ్తాల్ సి.ఐ శివప్రసాద్, ఎక్సైజ్ ఎస్.ఐ అరుణ్‌కుమార్, గ్రామ గీతాకార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సొమ్ము కేంద్రాన్నిది సోకు రాష్ట్రానిది

★కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం మానుకోవాలి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 03):కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అధిక మొత్తంలో సన్న బియ్యం పంపిస్తున్న నేపథ్యంలో రేషన్ షాపుల ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాన్ని ప్రదర్శించకుండా కేవలం అది రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న బియ్యంగా ప్రచారం రాష్ట్ర ప్రభుత్వం పబ్బం గడుపు కుం టుందని సొమ్ము కేంద్రానికి సోకు రాష్ట్రానిది అన్న చందంగా తయారయిందని భారతీయ జనతా పార్టీ బడంగ్పేట్ అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి విమర్శించారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి అల్మాస్గూడలోని రెండు రేషన్ షాపులను సందర్శించి ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇస్తున్న రేషన్ బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని అన్నారు. సన్న బియ్యం ఐదు కిలోల కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని, ఒక కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని ఇది ప్రజల్లో అవగాహన కల్పించాలని వారు కార్యకర్తలను కోరారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఒకరికి కూడ రేషన్ కార్డులు ఇవ్వలేదని అన్నారు. ముందుగా ప్రజలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని 6 గ్యారంటీలు అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామిడి శూరకర్ణ రెడ్డి, మహేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నరేందర్ చారి, శివరాం రెడ్డి, కుమారస్వామి, రాంబాబు గౌడ్, శేఖర్ గౌడ్, సింహారెడ్డి, లక్ష్మీనారాయణ, రమేష్, సంతోష్, కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య 98వ జయంతి..



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 3): దొడ్డి కొమురయ్య 98వ జయంతిని పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని కురుమ సంఘం కమిటి ఆద్వర్యంలో శ్రీ శ్రీ మణికొండ బీరప్ప మల్లన్న దే వాలయం ప్రాంగణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జైహింద్‌రావు, వైస్ చైర్మన్ శ్రీరాములు చిన్న, ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి డి. లక్ష్మణ్, కోశాధికారి సి. బీరప్ప, ఉప కోశాధికారి డి. కృష్ణ, సభ్యులు ఆంజనేయులు, సదానంద్, చంద్రప్రకాశ్, శివకుమార్, సందీప్, మహేందర్, మధు, శ్రీనివాస్, శేకర్, ఎన్.బి. శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ నాయకుల అరెస్




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03) హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూమి అమ్మకాన్నీ నిరసిస్తూ ఏబీవీపీ తలపెట్టిన చలో హెచ్ సి యు కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు గురువారం ఆమనగల్లులో ఏబీవీపీ నాయకులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఆందోళనలను ఆపలేరని ప్రభుత్వం గుర్తించాలని చెప్పారు. సమస్యలను పరిష్కరించాల్సిన పాలకులు ప్రశ్నించే గొంతుకను అరెస్టు చేయడం సిగ్గుచేటని వారు పేర్కొన్నారు. అరెస్టు అయిన వారిలో నాయకులు లండం మల్లేష్, గోరటి భరత్, పసుల శరన్, తదితరులున్నారు.

# పసుపుకు మద్దతు ఎప్పుడో?


పెద్దేముల్ మండల నాగులపల్లిలో ఉడుక బెట్టడానికి సిద్ధంగా ఉంచిన పసుపు పంట.

▶▶ గిట్టుబాటు దక్కక ... దిగుబడి రాక ...అప్పుల పాలైతున్న రైతన్నలు ▶▶ కొనుగోలు కేంద్రాలు లేక రైతుల ఇక్కట్లు

▶▶ సూచనలు , సలహాలు ఇచ్చె అధికారులు లేక ▶▶ వైరస్‌తో దిగుబడి అంతంతే


పోలం నుండి తీసిన పసుపు పంటను శుద్ధి చేస్తున్న కూలీలు.


హూమిలో నుండి ఏరుతున్న పసుపు పంట.

పెద్దేముల్ , మేజర్‌న్యూస్(ఏప్రిల్ 03 ): పసుపు పంట ధరగతంలో బంగారంతో పోటి పడింది. ఎన్నడు లేని విధంగా ధర పలికింది.గత ఏడాది కాస్త ధర బాగున్న, ఈ ఏడాది మాత్రం పంటకు వైరస్ సోకడం, దిగుబడి తగ్గడంతో పాటు ధర కూడ నామ మాత్రంగా ఉందని రైతులు వాపోతున్నారు.ఏడాది పాటు కుటుంబం ఎంతో శ్రమించగా ,పంట చేతికి వస్తున్న ధశలో పసుపు పంట రైతుకు కష్టాలు చవి చూడక తప్పడం లేదు. కాసుల వర్షం కురుపిస్తుందని నమ్మి పంటలను సాగుచేస్తే అన్న ధాతల అంచనాలకు తలకిందలు చేస్తుంది.పండించిన పంటను ఆరు నెలల పాటు నిల్వాలు చేసిన గిట్టు బాటు ధర దక్కడం లేదని పసుపు రైతులు వాపోతున్నారు.గతంలో పసుపు పంటతో అప్పులు తీరుతాయని ఆశ పడగా కోన్ని సమయాలల్లో పాతాలానిక తొక్కెస్తుందని రైతులు అంటున్నారు. దిన దిన పెరుగుతున్న ఎరువులు, కూలీల ధరలకు, కనీసం కింటాళ్లుకు రూ.18వేల నుండి రూ.20వేలు ధర పలకితే చేసిన కష్టంకు కాస్త లాభం ఉండుందని పెద్దేముల్ మండలంలోని నాగులపల్లి, ఆత్మార్, ఇందూరు, గోపాల్‌పూర్, రుద్రారం, నర్సపూర్‌తో పాటు పలు గ్రామాల రైతులు అంటున్నారు. 2009-2010లో పసుపు ధర క్వింటాళ్లుకు రూ.17వేలు పలకింది.2011నుండి 2021 వరకు పసుపు ధర కేవలం రూ.5వేల నుండి రూ.7వేలు ధర మించలేదు.వికారాబాద్ జిల్లాలోని పెద్దేముల్, బంట్వారం, ధారూర్, కోటపల్లి, మోమిన్‌పేట, మర్పల్లితో పాటు పలు గ్రామాలల్లో రైతులు పసుపు ( పసిడి) పంటలను సాగుచేస్తున్నారు. పెద్దెముల్ మండలంలోని నాగులపల్లి, ఆత్మార్,తింసాన్‌పల్లి, నర్సపూర్, ఇందూరు, గోపాల్‌పూర్,నర్సపూర్, గిర్మాపూర్‌తో పాటు పలు గ్రామాలల్లో రైతులు పసుపు పంటను ఏటా సాగుచేస్తారు.మండలంలోని నాగులపల్లి గ్రామం పసుపు సాగుకు ప్రసిద్ధి.గతంలో పసుపు పంటను మండలంలో సుమారు 350 నుండి 400 ఎకరాల వరకు పంటను సాగుచేసేది. బోరు బావుల వద్ద సాగునీరు అనుకూలం ఉన్న రైతులు సుమారు 20 గుంటల నుండి సుమారు మూడు ఎకరాల వరకు పంటను సాగుచేయిస్తున్నారు.వాన కాలం మొదట్లో పంటను విత్తుతే పిబ్రవరి, మార్చు నెలల్లో పంటలు చేతికి వస్తుంది.సుమారు 30 నుండి 36 రోజుల వరకు పంటను భూమిల్లో నుండి వెళికి తీయడం, దానిని ఉడ కబెట్టడం, తరువాత ఆర బెట్టడం జరుగుతుంది. ఆలాంటి సమయంలో చిన్న పాటి వర్షం కురిసిన కాస్త నష్టంతో పాటు నిల్వాలు ఉంచుకోటానికి ఆవకాశం ఉండదని రైతులు అంటున్నారు. ఆర బెట్టిన పసుపు పంట పై చిన్న పాటి వర్షం కురిసిన పసుపు పాడవుతుందని రైతులు అంటున్నారు.దిక్కులేక మార్కెట్‌కు తరలించవలసి వస్తుందని అంటున్నారు.

**★ వికారాబాద్ మార్కెట్‌కు తరలింపు ...**

తాండూరు నియోజక వర్గంలో పసుపు మార్కెట్ అందుబాటుల్లో లేక పోవడంతో ఈ ప్రాతంలో పండించిన పసుపు రైతులు వికారాబాద్ లేదా, మర్పల్లి మార్కెట్‌కు తరలించడం ఆనవాయితిగ వస్తుంది. ఈ ప్రాతంలో పసుపు మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని పాలకులకు. అధికారులకు విన్నవించిన ఫలితం లేదని రైతులు అంటున్నారు.ప్రస్తుతం రైతులు పసుపు పంటను భూమిల్లో నుండి వెళికి తీయడం, దానిని ఉడక బెట్టడం జోరందుకుంది. గత ఎనిమిది ఏళ్ల క్రితం సుమారు రూ.6వేల నుండి రూ.12వేలు ధర పెరుగలేదు. 2009- 2010 సంవత్సరంలో పసుపు పంటకు ధర రూ.17వేలు కింటాళ్లుకు ధర పలుకడంతో రైతులు మళ్లీ పసుపు సాగపై ఆసక్తి చుపుతున్నారు. 2011 నుండి 2021 వరకు రూ.5వేల నుండి 7వేలు ధర పలుకడంతో పసుపు సాగుపై ఆకస్తి తగ్గించారు.ప్రస్తుతం ఈ ఏడాది మార్కెట్‌లో రూ.10వేలు పలుకుతుందని రైతులు అంటున్నారు.కనీసం పెరుగుతున్న ఎరువుల ధరలకు, పెట్టుబడులకు కనీసం క్వింటాళ్లుకు రూ.16వేల నుండి రూ.20వేలు కలకితే లాభం ఉంటుందని అంటున్నారు.


భూమిలో నుండి వచ్చిన పసుపు పంటను ఏరుతున్న కూలీలు.

**★ జాడ లేని వ్యవసాయ, హర్టీకల్చర్ అధికారులు...**

మండలంలో పసుపు , ఆరటి పంటలను సాగు చేసి రోగాలతో భాదలు పడుతున్న అటు వ్యవసాయ శాఖ, ఇటు ఆర్టీకల్చర్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని పలు గ్రామాల రైతులు మండి పడుతున్నారు. పంటలకు ఏ రోగం వచ్చిన మందుల దుఖాణాలు చెప్పిందే వేధం అంటు మందులను పియికారి చేయవలసి వస్తుందని వాపోతున్నారు. కనీసం నెలకు ఓ సారి అధికారులు కనబడటం లేదని, ఇప్పటి కైన ఉన్నతాధికారులు స్పందించి అరటి, పసుపు పంటలు సాగుచేసిన రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చె అధికారులు మండలంలో అందుబాటులో ఉండాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.

### వైరస్ తో దిగుబడి తగ్గిందిఃవిక్రం పటేల్ , రైతు నాగులపల్లి


విక్రం పటేల్ రైతు నాగులపల్లి.

పంట చేతికి వచ్చి , ఎదిగే సమయంలో వైరస్ రావడంతో దిగుబడి తగ్గుతుంది. ఈ విషయాన్ని ఎవరికి చెప్పిన లాభం లేదు. ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన తమ రాతలు మారడం లేదు. గత రెండేళ్ల నుండి పసుపు పంటకు వైరస్ సోకి దిగుబడులు ఘన నీయంగా పడిపోతుంది. కనీసం పంటలకు వైరస్ వచ్చిన సమయంలో సూచనలు , సలహాలు ఇచ్చె వారు కూడ కరువయ్యారు. గతంలో పంటలు సాగు చేయకముందే సలహాలు, సూచనలు వ్యవసాయ అధికారులు ఇచ్చేది.

### మార్కెట్ ఏర్పాటు చేయాలిఃశ్రీనివాస్‌రెడ్డి రైతు, నాగులపల్లి

రైతులు పండించిన పంటలకు తాండూరుల్లో మార్కెట్ ఏర్పాటు చేయాలి. అప్పుడే రైతు పండించిన పంటకు గిట్టుబాటు కలుగుతుంది. ఇక్కడ పండించడం... దూర ప్రాంతాలకు వెళ్లి విక్రయించడంతో అనుకూల మైన ధర దక్కడం లేదు. దానితో పాటు ప్రభుత్వం పసుపు కింటాళ్లుకు రూ.16వేల నుండి రూ.20వేల వరకు మద్ధతు ధర దక్కెల చుడాలి. ప్రస్తుతం రూ.10వేలు ఉండటంతో పెట్టిన పెట్టుబడులు కూడ రావడం లేదు.పసుపు రైతులపై ప్రభుత్వం కనుకరించాలి .


శ్రీనివాస్‌రెడ్డి రైతు నాగులపల్లి.

**★పెట్టుబడి అధికం ...**

ఎకరా పోలంలో పసుపు పంట సాగుచేయాలన్న సుమారు రూ.50వేల నుండి రూ.60వేల వరకు ఖర్చు అవుతుందని రైతులు అంటున్నారు.విత్తనం కొనుగోలు చేయడం కోసం సుమారు రూ.30వేలు, విత్తడం, కలుపు తీయడం, మందులు, ఎరువులు వేయడం కోసం రూ.30వేలు అదనంగా ఖర్చు అవుతుందని చెబుతున్నారు.ఎకరా పోలంలో సుమారు 30 నుండి 40 క్వింటాళ్లు వరకు దిగుబడి వస్తే లాభం ఉంటుందని అంటున్నారు.అందుకే రైతులు పసుపు పంటను అధికంగా సాగుచేస్తున్నారు.


ఉడికి ఆర బెట్టిన పసుపు పంట.

# దొరలపాలనపై పోరాడిన యోదుడు దొడ్డి కొమరయ్య....

▶▶ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ▶▶ కలెక్టరేట్‌లో ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 03):భూస్వాములు, దొరల అరాచకాల నుంచి ప్రజలను విముక్తి చేసేందుకు విరోచితమైన పోరాటం చేసిన వీరుడు దొడ్డి కొమురయ్య అని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దొడ్డి కొమరయ్య జయంతిని వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్, డిబిసిడిఓ ఉపేందర్, డీఎస్సీడిఓ మల్లేశం, డిటిడబ్ల్యుఓ కమలాకర్ రెడ్డి లతో కలిసి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లింగ్యా నాయక్ జ్యోతి ప్రజ్వలన గావించి దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ... దొడ్డి కొమరయ్య సాధారణ గొర్రెల పెంపకం దారుల కుటుంబంలో జన్మించినప్పటికీ దొరల, భూస్వాముల అరాచకాలను తట్టుకోలేక యువతి, యువకులను ఏకం చేసి వారి ఆగడాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. వెట్టిచాకిరి, దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలను కూడగట్టుకొని విసునూరు దొరల ఆగడాలను అరికట్టించడంలో ముందు వరసలో ఉండి పోరాటం చేసిన వీరుడు దొడ్డి కొమరయ్య అని తెలిపారు. విసునూరు దేశ్ముఖ్ లు మనుషులను వెట్టి చాకిరీ చేయించడంలో, వడ్డీలు వసూలు చేయడంలో రకరకాల శిక్షలు, జరిమానాలు విధించి ప్రజలను ఎంతో ఇబ్బంది పెట్టే వారని వీటికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరచి నిర్మూలించగలిగిన మహా వ్యక్తి దొడ్డి కొమరయ్య అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దొరలు, భూస్వాముల తుపాకీ తూటాలకు బలి అయిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ ఫరీనా ఖాతున్, ఏబిసిడిఓ భీమ్ రాజ్, ఏఎస్ డబ్ల్యూఓ శుక్ర వర్ధన్ రెడ్డి, వసతి గృహాల సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి హుండీ లెక్కింపు

### పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03)ఃకుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉగాది పెద్ద జాతరకు సంబం, దించిన నేడు హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వామివారికి కానుకగా సమర్పించిన కోడెల వేలంపాట కూడా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. సీసీ కెమారాల నిఘాలో, కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈ లెక్కింపు చేపట్టనున్నట్లు తెలిపారు.

# ప్రజా పాలన పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుంది

▶▶ప్రజా పాలన అంటే అణచివేయడమేనా ▶▶రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడే రాహుల్ గాంధీకి హెచ్ సి యు భూముల దామనకాండ కనిపించడం లేదా ▶▶ఎన్నికల సమయంలో చేతకాని హామీలు ఇచ్చి ప్రశ్నిస్తే అణచివేతకు పాల్పడుతుంది టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి అనంతరెడ్డి



మొయినాబాద్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03 ) ఎన్నికల సమయంలో ప్రజా పాలన పేరిట చేతకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించిన వారిని అణచివేసేందుకు పాల్పడుతుందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి అనంతరెడ్డి అన్నారు గురువారం మొయినాబాద్ మున్సిపాలిటీ అంజనా దేవి గార్డెన్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కొంపల్లి అనంతరెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో 6 గ్యారెంటీ ల పేరుతో అక్రమంగా అధికారం చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన టిఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని పేర్కొన్నారు కానీ అభివృద్ధి పేరుతో శేర్లింగంపల్లి మండల పరిధిలోని సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల విద్యా సంస్థల భూములను అమ్మకానికి పెట్టడం దారుణమన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత అధికారం చేపట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది ముఖ్యంగా టిఆర్ఎస్ పార్టీ నాయకుడు గత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యాసంస్థలకు పెద్దపీట వేసి ప్రైవేటు విద్యారంగాలను మరిపించి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిని కుంటుపడేసిందని తెలిపారు గ్రామాల్లో పంచాయతీ వ్యవస్థను పూర్తిగా పక్కన పడేసి కాంగ్రెస్ నాయకులు కొట్టుకోవడానికి సరిపోయారన్నారు గత ప్రభుత్వ పాలనలో ఎండాకాలంలో ఏ గ్రామంలో మంచినీటి సమస్య తలెత్తలేదని వారు గుర్తు చేశారు ఇప్పుడు ఏ గ్రామంలో చూసినా మంచినీటి సమస్యలతో మంచినీటి ట్యాంకర్లు దర్శనమిస్తున్నాయన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటున్నప్రజా పాలన అంటే ప్రజా పాలన ఇదేనా అని వారు ప్రశ్నించారు సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై పోలీసుల దాడిని వారు ఖండించారు ఎప్పుడూ రాజ్యాంగ పరిరక్షణ అంటూ గొప్పలు చెప్పుకునే రాహుల్ గాంధీకి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న దమనకాండ కనిపించడం లేదా అని ప్రశ్నించారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మ కానీ విరమించుకొని ప్రజా పాలనపై దృష్టి సారించి గ్రామాల్లో ఉన్న సమస్యలను వెంటనే తీర్చాలని వారు డిమాండ్ చేశారు లేదంటే పార్టీలకు అతీతంగా విద్యాసమతల భూములను కాపాడేందుకు మరో ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుధాకర్ యాదవ్ మాజీ ఎంపీటీసీ మొర శ్రీను కొత్త మాణిక్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త నరసింహారెడ్డి రాహుఫ్ సురేందర్ గౌడ్ షాబాద్ ప్రవీణ్ పూసల పరమేష్ తిరుపతి రెడ్డి అంజయ్య గౌడ్ మల్లేష్ యాదవ్ కుమ్మరి రాములు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి : చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఏప్రిల్ 3) ః తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని, ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా గురువారం చేవెళ్లలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమ స్ఫూర్తిదాత దొడ్డి కొమురయ్య అని, ఆయన స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన యోధుడని కొనియాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని తెలిపారు. తెలంగాణ మలిదశ ఉద్యమానికి స్ఫూర్తి అని తెలిపారు. అంతకుముందు ఊరెళ్ల గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమానికి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, కుర్మ సంఘం మండల అధ్యక్షులు వెంకటేశ్, మాజీ సర్పంచులు రాజశేఖర్, జహంగీర్, గోపాల్‌రెడ్డి, కురమ సంఘం నాయకులు కుమార్, దండు సత్తి, ఎర్ర మల్లేష్, కుర్వ మల్లేష్, టేకులపల్లి శ్రీనివాస్, మహేందర్, శంకరయ్య, నాయకులు మంగలి యాదగిరి, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.



## బీజేఎంసీ శాంతినగర్‌లో సమస్యల చర్యలు చేపడుతా

### –మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 03): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తన వంతుగా చొరవ తీసుకుంటానని కార్పోరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ శాంతినగర్ కాలనీ మహిళలు వారి నీటి సమస్యకై బీజేఎంసీ మాజీ డిప్యూటీ మేయర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యను వివరించారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించిన ఆయన మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా తన దృష్టికి తేవాలన్నారు. అన్ని సమస్యలను దశలవారిగా పరిష్కరించేందుకు గతంలోనూ తాను డిప్యూటీ మేయర్‌గా కృషి చేశానన్నారు. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి సమస్యలతో పరిష్కారానికి చర్యలు చేపడుతానన్నారు. త్వరలోనే మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య విగ్రహానికి నివాళి

★తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తొలి అమరుడు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 03): దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల్ గూడ పెద్ద కురుమ సిద్దాల భారత్, చెలువోజి బొడ్డు ధనరాజ్ ఆధ్వర్యంలో చందన చెరువు కట్ట పైన ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసీ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాట యోధులు తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దొడ్డి కొమరయ్య విగ్రహ దాతలు తాజా మాజీ కార్పొరేటర్ సిద్దాలు లావణ్య బీరప్ప కురుమ, సిద్దాల పద్మ అంజయ్య కురుమ, సిద్దాల లార్డ్స్ బీరప్ప కురుమ, సిద్దాల మౌనిక శ్రీశైలం కురుమ, జిల్లెల్ గూడ పెద్ద కురుమ సిద్దాల భరత్ కుమార్, మీర్పేట్ కురుమ సంఘం ఎక్స్ అధ్యక్షులు సిద్దాల మహేష్ కురుమ జిల్లెల గూడ ఎక్స్ వార్డు సభ్యులు సిద్దాలు జంగయ్య కురుమ, బొడ్డు సత్తయ్య కురుమ, సిద్దాల శ్రీనివాస్ కురుమ, అచ్చిని అంజయ్య కురుమ, అచ్చిన జగదీష్ కురుమ, చినిగి రమేష్, కుర్మ చినిగి బాలప్ప కురుమ, అచ్చిన బాబు కురుమ, సిద్దాల నరసింహ కురుమ, సిద్దాల చిన్న జంగయ్య కురుమ, అచ్చిని సురేష్ కుర్మ, సిద్ధాల కృష్ణకుమార్, మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల్ గూడ కురుమ సభ్యులందరూ పాల్గొని దొడ్డి కొమరయ్యకు ఘన నివాళి అర్పించారు.

## అక్కుపెంక్షరి వైద్య విధానం సద్వినియోగం చేసుకోవాలి

### -మోర్డు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు శ్రీనివాస్






శంషాబాద్ (ప్రశ్న న్యూస్) ఆక్యుపెన్షరీ వైద్య విధానం అందరికీ అందుబాటులో ఉందని ప్రతి ఒక్కరూ ఆక్యూపెన్షరీ వైద్య విధానం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలనీ మోర్డు స్వచ్చంద సంస్థ నిర్వాహకులు అందేకర్ శ్రీనివాస్ అన్నారు. శంషాబాద్లోని ధర్మగిరిలో గురువారం వంశీ హెరీలీ స్టిక్ వేర్ సెంటర్ వంశీకృష్ణ మోర్డు సంస్థ నిర్వాహకులు డాక్టర్ శ్రీనివాస్ శంషాబాద్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ట్రెడిషన్ బోన్ సెట్టింగ్ తెరపి ఆక్యుపెన్మరి కైరో ప్రాక్టీస్ థెరపీ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈ శిబిరంలో సుమారు రెండు వందల మంది పేషంట్లకు అన్ని రకాల వ్యాధులకు ఆక్యూఫెక్షర్ చికిత్స తీసుకున్నారు. ఈ వైద్య విధానం అతి పురాతన కాలం నాటి నుంచి వుందన్నారు. అశోకుడి నాటి కాలంలో చైనా నుంచి వచ్చిన సందర్శకులు ఈ విధానం నేర్చుకోని నేడు ప్రపంచ వ్యాప్తంగా పేటెంట్ హక్కులు పొందినారని అన్నారు. ఈ వైద్యం ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలి

### –బీజేఎంసీ మేనేజర్‌ను కోరిన కాలనీవాసులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 03): శాంతినగర్ కాలనీ ఆంజనేయ స్వామి దేవాలయం ఆనుకొని ఎయిర్‌టెల్ సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేనేజర్ హేమలతను బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్, శ్రీనివాస్ నేతలు అన్నారు. ఈ మేరకు గురువారం హేమలతను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టౌన్ ప్లానింగ్ అధికారులను కలిసి అక్కడ జరుగుతున్న నిర్మాణాన్ని ఆపాలని, అక్కడ జరుగుతున్న నిర్మాణ పనుల వివరాలను వివరించారు. ఈ సందర్భంగా వారికి నోటీసులు పంపించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వివరించారు.

## రాష్ట్రములో మరో మూడు రోజులు. భారీ వర్షా సూచన

### హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది




జిల్లేడు– చౌదరి గూడెం. మేజర్ న్యూస్:( ఏప్రిల్. 3): చౌదరి గూడెం మండల పరిధిలోని అన్ని గ్రామాల లో గురువారం నాడు సాయంత్రం దాదాపు 3. గంట లు సేపు బారి వర్షం కురిసింది. ఈ రోజు మండల కేంద్రము లో సంత లో నీ కూరగాయలు ఆకుకూరలు వరుదలో చాలా కొట్టుక పోయినవి. ఆరుగాలం కష్టపడి పండించిన కూరగాయలు ఆకుకూరలు వర్థల్లో పోతుంటే రైతులు లబదిబోమంటున్నారు. అకాల వర్షాలు కుర్సినందుకు సంతకు తెచ్చిన వారు ఆవేదన వ్యక్తంచేశారు. మరో పక్క రైతులు తమ వరిపొలలకు ఈ వర్షం కురిసి నందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని గుఖ్ఖం పల్లి, జిల్లేడు. రవిర్యలా. ఎది ర. పిర్జ పూర్. ముష్టి పల్లి. గాలిగుడెం. వీరన్న పెట్. తదితర గ్రామాల రైతలు ఎంతొ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షం తో మా పంటలు సమృద్ధిగా పండుతాయి అని ఆయా గ్రామాల రైతన్నలు సంతోషం వ్యక్తం

# మనోహర్‌రెడ్డి సహకారంతో రూపు రేఖలు మారుతున్న గిరిజన తండాలు ...

▶▶ రూ. 4 లక్షల సీసీ రోడ్డు పనులు ప్రారంభం చేసిన వైస్ చైర్మన్ నారాయణరెడ్డి ▶▶ త్వరల్లో గ్రామ అభివృద్ధికి మరిన్ని నిధులు రాక



పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 03): తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో మారు మూల తండాలు రూపు రేఖలు మారబోతున్నాయని కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నారాయణరెడ్డి అన్నారు. గురువారం పెద్దేముల్ మండల మారేపల్లితండాల్లో రూ.4 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైన సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనల్లో జరుగని అభివృద్ది ఏడాది కాంగ్రెస్ పాలనలో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. పల్లెలు పట్టణాలుగా మార్చాలన్న లక్ష్యంతో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి గ్రామ అభివృద్దికి లక్షల రుపాయల నిధులు మంజురు చేయడం జరుగుతుందన్నారు. మాట ఇస్తే తప్పని మనషి మన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అని గుర్తు చేశారు. త్వరలో మారేపల్లితండాకు ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని నిధులు మంజురు చేయడం జరుగుతుంద న్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామి ప్రకారం గ్రామాలల్లో అభివృద్ది పనులు దశల వారిగ పనులు చేయడం జరుగుతుందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అవసరం ఉన్న గ్రామాలకు మెదటి ప్రాదాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక చోరువతో గ్రామాలు, పల్లెలు, తండాలు రూపురేఖలు మారబోతున్నాయన్నారు. మాట ఇస్తే తప్పకుండా పని చేసే నాయకుడు మన ఎమ్మెల్యే అన్నారు. పెద్దేముల్ మండలానికి ఎన్ఆర్ఈజీఎస్ ద్వార పెద్ద ఎత్తున నిధులు మంజురయ్యాయని తెలియచేశారు. జిల్లాలోని వెనుక బడిన తాండూరు ప్రాంత అభివృద్దికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పల్లెల్లో ఉన్న సమస్యలను ఒక దాని వెంబడి ఒకటి తీర్చటం జరుగుతుందన్నారు. ప్రతి పల్లెను అభివృద్ది చేయాలన్న ఉద్దేశంతో ప్రతి గ్రామంలో లక్షల రుపాయలతో సీసీ రోడ్లు పనులు ప్రారంభం అయ్యాయని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి కార్యదర్శి సంజీవ్ , గ్రామ పెద్దలు, నాయకులు చందర్, హెవ్లానాయక్, హన్మానాయక్, రాజునాయక్, సంతోష్, రమేష్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.

# ఢిల్లీ కమిషన్ల కోసమే సెంట్రల్ యూనివర్సిటీ భూముల మీద రేవంత్ రెడ్డి కన్ను

★అవగాహన లేని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చినాక ప్రజలను మోసం చేస్తున్నారు ★బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగల్ల అశోక్



వికారాబాద్,మేజర్‌న్యూస్(ఏఫ్రిల్ 03)ఃఢిల్లీ కమిషన్ల కోసమే సెంట్రల్ యూనివర్సిటీ భూముల మీద రేవంత్ రెడ్డి కన్నుపడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగల్ల అశోక్ తెలిపారు. 2003 లో రేవంత్ రెడ్డి గురువు చంద్రబాబు నాయుడు ఐ ఎం జి భారత్ అనే కంపెనీకి రెండు కోట్లకు అమ్ముకుంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కోర్టులో కేసు నడుస్తున్న సందర్భంగా రాజశేఖరరెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, రోశయ్య మరియు పది సంవత్సరాలు తెలంగాణ మాధ్య ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అందరు కలిసి కాపాడుకుంటూ వచ్చిన ఈ భూములను అమ్ముకోడానికి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడని అన్నారు.యూనివర్సిటీ భూముల పట్ల అక్కడ విద్యార్థులు నిర్వహిస్తున్న ఆందోళన వారికి మద్దతిస్తున్న ప్రజల పైన రేవంత్ రెడ్డి రాజకీయ బుడదచల్లి ఆయన వంకర బుద్ధి చూపిస్తున్నారని ఆరోపించారు.విద్యార్థుల ఉద్యమాలకు కూడా రాజకీయాలు ఆపాదించి కాంగ్రెస్ పార్టీ కాలం గడుపుతున్నదన్నారు. 1969 తొలి దశ తెలంగాణ ఉద్యమ కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అన్యాయంకి గురైన తెలంగాణ రాష్ట్రాన్ని పోరాటంలో భాగంగా అప్పటి ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఇవ్వడం జరిగిందన్నారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భారతదేశంలో ఉన్నటువంటి 29 రాష్ట్రాల నుంచి విద్యార్థులు పిహెచ్డీలు చేస్తూ ప్రపంచవ్యాప్తంగా యూనివర్సిటీ పేరు నిలబెడుతున్నారన్నారు.అలాంటి యూనివర్సిటీ పైన రియల్ ఎస్టేట్ చేసి డబ్బులు సంపాదించాలని ఈ ముఖ్యమంత్రి కి వచ్చిన దిక్కుమాలిన ఆలోచన అన్నారు.దేశవాప్తంగా తెలంగాణ ఉన్న రాష్ట్రాలలో కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తెస్తే ఈ ముఖ్యమంత్రి దేశంలో తెలంగాణ పరువు తీసేలా యూనివర్సిటీ భూములు అమ్ముకోవడం ఏమిటి అన్నారు.గత పది సంవత్సరాలుగా ఆ భూముల కోసం పోరాటం చేసిన కేసీఆర్ గారిని బిజెపి పార్టీ ఎంపీ ఈటెల రాజేందర్ అ భి న ం ది స్తు న్న ప్పు డ ు అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి కాలేదు నేనే సాధించిన నేనే కొట్లాడిన అని గొప్పలు చెప్పుకోవడం రేవంత్ రెడ్డికి తగదన్నారు.ఈ కాంగ్రెస్ హైడ్రా వల్ల తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగం కుందేలు ప్రజలందరూ ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి మాత్రం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికి ఏకంగా యూనివర్సిటీ భూములే అమ్మడం సరైన పద్ధతి కాదన్నారు.కోర్టుకు సెలవులు ఉన్నా పండుగ రోజులు చూసి పుష్ప సినిమా స్మగ్లర్ లెక్క రాత్రిపూట అడవి జంతువులను ఇబ్బంది పెట్టే విధంగా బుల్డోజర్లతో భూములు కాజేస్తున్న రేవంత్ సర్కార్ ఆలోచన విరమించుకోవాలి లేకుంటే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

# మేడ్చల్ కలెక్టరేట్‌కు బాంబు బెదిరింపు

### పోలీసులు తప్పుడు సమాచారంగా నిర్ధారణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి గురువారం ఓ గుర్తు తెలియని వ్యక్తి నుంచి బాంబు బెదిరింపు ఈమెయిల్ వచ్చింది. కలెక్టరేట్‌ను పేల్చివేస్తామని, కలెక్టర్‌ను హత్య చేస్తామని మెయిల్‌లో పేర్కొనడంతో కలెక్టర్ గౌతం పోలీసులకు సమాచారం అందించారు.తక్షణమే పోలీసులు బాంబ్ స్క్వాడ్‌తో కలెక్టరేట్‌ను పూర్తిగా తనిఖీ చేయించారు. సుమారు రెండు గంటలపాటు జరిగిన పరిశీలనలో ఎలాంటి బాంబు లభించలేదు. దీంతో ఈ బెదిరింపు తప్పుడు సమాచారం అని పోలీసులు నిర్ధారించారు.ఈ ఘటనపై సంబంధిత పోలీసు ఉన్నదికారులు మాట్లాడుతూ, బెదిరింపు మెయిల్‌ను పంపిన వ్యక్తిని గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.పౌరులు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద సమాచారం ఉంటే పోలీసులకు తక్షణమే తెలియజేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.



# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



కోటపల్లి, మేజర్ న్యూస్( ఏప్రిల్ 03)ఃప్రతి పేదవాడికి సన్నబియాన్ని అందించాలని సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తాండూరు ఎమ్మెల్యే బియ్యని మనోహర్ రెడ్డి అన్నారు. కోటపల్లి మండల కేంద్రంలో గురువారం గురువారం విజయ్ కుమార్ రేషన్ షాప్ లో పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం కంకణాలపల్లి పంచాయతీలో ని మల్చుట్పల్లి తండాలో పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్, తాసిల్దార్ శ్రీనివాసులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య , వైస్ చైర్మన్ నారాయణరెడ్డి ,మార్కెట్ మాజీ చైర్మన్ గోపాల్ రెడ్డి, నక్కల సర్పంచ్ విజయలక్ష్మి ,ఉప సర్పంచ్ రియాజ్ మాజీ సర్పంచ్ జ్ఞానేశ్వర్ , మాజీ మత్సశాఖ సంఘం అధ్యక్షులు నక్కల బందయ, వార్డ్ నంబర్స్ రమేష్,నర్సింలు, చిత్ర శేఖర్ పటేల్ , ఇషాముదిన్ ఖురేషి, ఖలీమ్ ఖురేషి ,తాయార్ ఖురేషి ,అహ్మద్ , అక్రమ్ ఖురేషి , ఉప్పరి రమేష్, అనిల్ కుమార్ ,ఉప్పరి చిన్న యాదప్ప ,విట్టల్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్



కొడంగల్, ఏప్రిల్ 3 (మేజర్ న్యూస్): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీని గురువారం కొడంగల్ మండలంలోని టేకుల్‌కోడ్, అంగడిరైచూర్, సంగాయిపల్లి, చిట్లపల్లి గ్రామాల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి పేద ప్రజల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని అన్నారు. రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రతీ ఒక్కరికీ ఉచితంగా రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేయడం చారిత్రత్మకమైన నిర్ణయం అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త, నాయకులు గోడల రాంరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి..

### మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03)ఃగ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలోనీ బీసీ కాలనీలో రూ.7 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మురుగు కాలువల నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో మండలంలోని ప్రతి గ్రామంలో మురుగునీటి కాలువల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ చంద్రభూపాల్ రావు, స్థానిక నాయకులు కృష్ణయ్య, బిమ్ భాస్కర్, గుండా బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించాలి

★కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వెంకటయ్య గౌడ్



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏఫ్రిల్ 03)ఃపరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటయ్య గౌడ్ పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. విద్యా వంతుడుగా, డాక్టరేట్ గా, విద్యా సంస్థల చైర్మన్, వైద్యుడుగా పేరున్న పరిగి నియోజకవర్గం శాస నసభ సభ్యుడు రామ్మోహన్ రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పిం చాలన్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీకి, పరిగి నియోజకవర్గం ప్రజలకు సేవచేస్తూ తెలంగాణ ఉద్యమంలో ప్రాణానికి సైతం లెక్కచేయకుండా ఆమరణ నిరాహారదీక్ష చేసి వికారాబాద్ జిల్లాను జోగులాంబ గద్వాల్ జోన్ నుంచి చార్మినార్ జోన్ లో విలీనం చేయుటకు పట్టువదలని విక్రమార్కుడిగా పోరాటం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ రాంమోహన్ రెడ్డి కచ్చితంగా రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో స్థానం ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడుగా జిల్లాలో ఉన్న నాలుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు విజయం సాధించడంలో కృషి చేశారని అన్నారు.

సూర్య
www.suryaa.com



# దేశంలో ఏక్కడ లేని విధంగా తెలంగాణలో పేదలకు సన్న బియ్యం పంపిణీ



- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య
- లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ
- లబ్దిదారులకు కల్యాణాలక్ష్మీ,షాదీముభాకర్ చెక్కులు పంపిణీ



నవాబ్ పేట్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03):దేశంలో ఏక్కడ లేని విధంగా తెలంగాణలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనికి దక్కుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఆయన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించి అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు మంజూరైన రూ.2,00,2320 లక్షల షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మికీ సంబందించిన 20 చెక్కులు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పేదలు కూడా సన్నబియ్యం అందించాలన్న ఉద్దేశంతో దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినట్లు చెప్పారు.2013లో ఆహార భద్రత చట్టం తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీ కాలంలో గరీబీ హఠావో అనే నినాదంతో ప్రతి పేదవాడికి గూడు, గుడ్డతో పాటు బియ్యాన్ని అందించే కార్యక్రమాన్ని చేపట్టారని,వారిని ఆదర్శంగా తీసుకొని నేటి ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని వివరించారు.తెల్ల రేషన్ కార్డు కలిగిన పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడమే కాకుండా గురుకుల పాఠశాలలో,ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి సైతం సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు.నిరుద్యోగులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ యువతీ, యువకులకు రాజీవ్ యువ వికాసంతో రూ. 5 లక్షల వరకు సబ్సిడీతో బ్యాంకు ద్వారా రుణాలు అందజేస్తామని,వాటిని వినియోగించుకొని స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ రాంరెడ్డి,ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్,తహసీల్దార్ జయరాం,డైరెక్టర్లు నర్సింహా రెడ్డి,ఎండీ ఖదీర్,రాజశేఖర్ రెడ్డి,తలారి కుమార్,డీలార్ల సంఘం జిల్లా అధ్యక్షులు జుక్కరెడ్డి,విటలయ్య,మల్లేశం, రవీందర్ రెడ్డి,గోపాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి, లక్ష్మారెడ్డి,నాయకులు నాగిరెడ్డి,ఏసు దాస్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు....

- కంట్రోల్ రూం టోల్ ఫ్రీ నెం.7995061192
- కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఏప్రిల్ 03):జిల్లాలో భారీ, అతి భారీ వర్షాలు పడుతున్నందున జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో 7995061192 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటన లో తెలిపారు.జిల్లా లో వర్షాలు పడుతున్నందున ఎక్కడ ఎ సమస్య ఏర్పడిన పై నెంబర్ కు కాల్ చేయాలనీ, సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్, టిప్పర్ పట్టివేత





బొంరాస్‌పేట్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): అక్రమ ఇసుక ట్రాక్టర్, టిప్పర్‌ను పోలీసులు పట్టుకున్నారు. గురువారం తెల్లవారుజామున మద్దిమడుగు నుంచి మహంతీపూర్ కు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్, టిప్పర్‌ను పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనలో ట్రాక్టర్ యజమాని సంతోష్, టిప్పర్ యజమాని పాత్లావత్ రవినాయక్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# నిజాం నిరంకుశపాలనపై పోరాడిన వీరుడు దొడ్డి కొమురయ్య

★కురుమ సంఘం మండల అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య ★కందుకూరు మండల కేంద్రంలో కొమురయ్య 98 జయంతి వేడుకలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 03): నిజాం నిరంకుశ పాలనపై దొరలు, భూస్వాముల ఆరాచకాలపై పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని మండల కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య, పెద్దకురుమ బండ నర్సింహ,మాజీ ఎంపీటీసీ బక్క మల్లేష్, మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్‌లు అన్నారు. కొమురయ్య 98 జయంతిని పురస్కరించుకుని గురువారం కందుకూరు మండల కేంద్రంలో మండల కురుమ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించి జయంతిని జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... నేటి తరం యువత కొమురయ్య స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ఆయన మార్గంలో నడవాలని, వారు చేసిన పోరాటాన్ని వివరించారు, నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా, తెలంగాణలో జరుగుతన్న దోపిడి దౌర్జన్యాలను ఎదురించిన వీరుడు కొమురయ్య అని కొనియాడారు. కార్యక్రమంలో ఐలయ్య, ఎగ్గిడి జగదీష్, కృష్ణ, మోటే జంగయ్య, చెంచు అనిల్, చిందం శ్రీకాంత్, బండక శ్రీను, మోటే రమేష్, రామయ్య, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

# వాన కష్టాలు

## వర్షంలో సహాయక చర్యలు చేపట్టిన మాజీ కౌన్సిలర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03):ఎడతెరిపి లేకుండా రెండు గంటలుగా కురుస్తున్న వర్షానికి జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ రోడ్లు, వీధులు జలమయం అయ్యాయి. శ్రీరామ కాలనీ కోటి విద్యాలయ సమీపంలో వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరి రోడ్డు పూర్తిగా మునిగిపోయింది. దీంతో స్థానిక కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతూ, స్థానిక మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణకు కాలనీ ప్రజలు సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. స్పందించిన మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ వెంటనే మున్సిపల్ సిబ్బందితో వర్షపు నీటిని తొలగించే ప్రయత్నం చేశారు. అయితే శ్రీరామ కాలనీలో రోడ్లు జలమయం కావడానికి కారణం డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడమేనని ప్రజలు తెలుపుతున్నారు. మున్సిపల్ అధికారులు గ్రహించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది బి కుమార్, తదితరులు ఉన్నారు.

# ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న... అందెల శ్రీరాములు యాదవ్



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 03): అన్నపూర్ణ కాలనీలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి అందెల హాజరయ్యారు.మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అన్నపూర్ణ కాలనీలో శ్రీ శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ హాజరై ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అందరూ కలిసి శ్రీరాములను ఘనంగా స్వాగతంకి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, బడంగ్పేట్ గ్రామం మాజీ సర్పంచ్ రాష్ట్ర ఓబీసీ మోర్చ నాయకులు నడికుడి యాదగిరి, మాజీ కార్పొరేటర్ బంగారు అనిత ప్రభాకర్, బీజేపీ సీనియర్ నాయకులు రేసు నరసింహారెడ్డి, రాజు, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు లాలా సందీప్, సామ సుధాకర్ రెడ్డి, బీజేవైఎం నాయకులు బంగారు రాహుల్, ప్రవీణ్ గౌడ్, సాహిల్ శరత్ చంద్ర, సాయి క్రాంత్ చారి, కాలనీ అధ్యక్షులు వెంకటేష్, రేణు రావు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదోడికి ఇచ్చింది..ఇచ్చేదీ కాంగ్రెస్సే....

★కుల్కచర్లలో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏఫ్రిల్ 03):తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ లో భాగంగా గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్రాయమాన్ని శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇప్పటి వరకు పెదోడికి ఏమైనా చేశాయి అంటే అది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గతంలో రోటీ కపడా ,మఖాన్, గరిభీ హటావో, ఇందిరమ్మ ఇళ్లు లాంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశామని అన్నారు. అలాగే పండుగ రోజుల్లో మాత్రం సన్న బియ్యం తినే పేదోడు.. ఇకమీదట ప్రతి రోజు సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో ఎంతో ఖర్చుతో కూడుకున్న, సన్న బియ్యం పంపిణీ కార్రాయమాన్ని అమలు చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, రేషన్ డీలర్ రామచంద్రయ్య, స్థానిక నాయకులు కృష్ణారెడ్డి, మోత్కూరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూములలో అక్రమ నిర్మాణాలను ఆపాలి

▶▶ అసైన్డ్ భూముల కబ్జాలు ఆగేది ఎన్నడు ▶▶ అన్ని ఫ్యాక్ ఆర్మీ సర్టిఫికెట్‌లే ▶▶ భూముల కోసం దరఖాస్తు చేసుకున్న ఆర్మీ వాళ్ళ వివరాలు ఏవి ▶▶ ఎన్వోసీ లు ఆఫీ రైతు, కూలీలకు పట్టాలు ఇవ్వండి ▶▶ సమాచార హక్కు చట్టం మండల కో- కన్వీనర్ చాకలి గోపాల్



పూడూర్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02)ః అసైన్డ్ భూములలో అక్రమ నిర్మాణాలను తొలగించాలని సమాచార హక్కు చట్టం మండల కో- కన్వీనర్ చాకలి గోపాల్ ఆరోపించారు. తప్పుడు దృవపత్రాలు సృష్టించి బడా బాబులకు అసైన్డ్ భూములను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు మండల పరిధిలోని ఎనికెపల్లి గ్రామ సర్వేనెంబర్ 99 లో గల అసైన్డ్ భూమి అక్రమార్కుల కబ్జాలకు గురవుతుందని తెలిపారు. బుధవారం మండల పరిధిలోని మన్నెగూడ పంచాయతీ కార్యాలయంలో ఎంపీఓ సుందర్,పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డికి మన్నెగూడ రాములు కిష్టం శ్రీశైలం లతో కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సందర్భంగా ఆయన మీడియాతో పలు విషయాలు వెల్లడించారు. సర్వేనెంబర్ 99 లో హైదరాబాద్ కు చెందిన శ్రీధర్ రావు అనే వ్యక్తి ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపట్టడంసరి కాదని అన్నారు. సర్వేనెంబర్ 99 లో 65 ఎకరాల అసైన్డ్ భూమి కబ్జాకు గురైనట్లు తెలిపారు ఆర్మీ పేరుతో తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి బడా బాబులకు వ్యాపారవేతలకు ఫిలిం స్టార్స్ కు భూ విక్రయాలు చేస్తూ వైట్ కలర్ మాఫియా సొమ్ము చేసుకుంటుందని అన్నారు. అధికారులు జిల్లా యంత్రాంగం చొరవ తీసుకొని ఫేక్ ఆర్మీ సర్టిఫికెట్లు తొలగించి రైతులకు భూమిలేని కూలీలకు భూమి పంచాలని కోరారు ఒక ఎనికె పల్లి గ్రామంలోనే 65 ఎకరాల అసైన్డ్ భూమి కబ్జా గురైనా పట్టించుకునే నాధుడు లేదని మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు 13 మంది ప్రైవేటు వ్యక్తుల చేతిలో భూమి బందీగా ఉందన్నారు ఎక్స్ సర్వీస్ మెన్ ఫేక్ సర్టిఫికెట్లను తొలగించాలని అన్నారు. అధికారులు నాయకులకు కొమ్ము కాస్తూ చూసి చూడనట్టుగా వ్యవహరించడంతో ప్రభుత్వ ఆస్తులను భూములను నాయకులు కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. అనంతరం ఎంపీఓ సుందర్,పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి లను వివరణ కోరగా.. క్లియర్ గా ఉన్న ప్లాట్లు, భూములలో నిర్మాణాలకు మాత్రమే పర్మిషన్ ఇస్తున్నామన్నారు తమ పరిధిలో లేనిది పై అధికారులతో చర్చించి చర్యలు చేపడతామని అన్నారు. అక్రమ నిర్మాణాలు చేపట్టేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చర్యలు తప్పవని హెచ్చరించారు.

# బంజారాల దేవాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులివ్వాలి....

▶▶ జాగో బంజార సమాజ్ వ్యవస్థాపకులు సురేందర్‌నాయక్ ▶▶ కందనెల్లితండా యాడీ బాపు గుట్టపై పోస్టర్ విడుదల చేసిన సురేందర్‌నాయక్, రమావత్ శాంతిదే వి

పెద్దేముల్ , మేజర్‌న్యూస్(ఏప్రిల్ 03): బంజారాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి కోట్ల నిధులతో ప్రత్యేక ఎండోమెంటును ఏర్పాటు చేయాలని జాగో బంజార వ్యవస్థాపకులు రమావత్ సురేందర్‌నాయక్ డిమాండ్ చేశారు. గురువారం పెద్దేముల్ మండల కందనెల్లి తండా యాడీ బాపు గుట్టపై ఈనెల 6న రమావత్ సురేందర్ నాయక్ మహరాజ్ అధ్వర్యంలో నిర్వహించబోయే భారత్ బంజార ధర్మస్థాపక సభను సంబందించిన గోడ పతిక్రను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రమావత్ సురేందర్‌నాయక్‌లు మాట్లాడుతూ బంజారాలు ఆదివాసులు కాదని, బంజారాలు ఆదునిక వాసులన్నారు. ఆదివాసులు,గిరిజనులకు నిర్వచనం ఎంటో అధికారులు చెప్పాలను కోరారు.బంజారాలను బంజారాలు బంజారు భాష అనే అనాలని తెలిపారు.బంజార ధర్మస్థాపన సందర్భంగా ఉదయం 11.30 నిమిషాల నుండి 12.30 నిమిషాల వరకు పూజ కార్యక్రమాలు ఉంటాయని, అనంతరం భక్తులకు




భోజన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరు పాల్గోని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# దొడ్డి కొమరయ్య త్యాగం వెలకట్టలేనిది – గొంగళ్ళ బాలేష్ కురుమ



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 03) : తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య, ఆయన త్యాగం వెలకట్టలేమని బీజేపీ సీనియర్ నాయకులు గొంగళ్ళ బాలేష్ కురుమ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి ఇస్మాయిల్ ఖాన్ గూడ బీరప్ప ఆలయం వద్ద దొడ్డి కొమరయ్య 98వ జయంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు బాలేష్ కురుమ మాట్లాడుతూ తెలంగాణ పీడిత, అణగారిన వర్గాల చైతన్య జ్వాల దొడ్డి కొమరయ్య అని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం ఆయన చేసిన పోరాటాలను కొనియాడారు. నేటి సమాజానికి దొడ్డి కొమరయ్య పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. నివాళులర్పించిన వారిలో కురుమ సంఘం పెద్ద కురుమ గొంగళ్ళ వెంకటేష్, అధ్యక్షుడు అచ్చిని రమేష్, నాయకులు అచ్చిని నర్సింహా, గొంగళ్ళ మహేష్, గొంగళ్ళ చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌యుసి భూములను ప్రభుత్వం వెనుకకు తీసుకోవాలి

– సీపీఎం మండల కార్యదర్శి ఎన్.సబిత



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 03) : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించకుండా వెనకకు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి ఎన్.సబిత డిమాండ్ చేశారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములకు సంబంధించి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూనివర్సిటీని అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వం రియల్ వ్యాపారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూములను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం ఏమిటని మండిపడ్డారు. హెచ్‌యుసి విద్యార్థుల పోరాటానికి మద్దతుగా నిలిచిన సీపీఎం పార్టీ నాయకులపై కేసులు పెట్టడం విడ్డూరుంగా ఉందని అన్నారు. భూములను వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకురాలు చల్లగొండ అరుణ, సునీత దేవి, కె.అనసూర్య, బారతమ్మ, పార్వతమ్మ, లలిత, సరళ, గౌరీ, స్రవంతి, వైష్ణవి, వాణి, జానకి, జయమ్మ, సుజాత, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ



కొడంగల్, ఏప్రిల్ 3 (మేజర్ న్యూస్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీని గురువారం కొడంగల్ మండలంలోని టేకుల్‌కోడ్‌లో కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భీమ్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాములు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాండు, ఉపాధ్యక్షుడు రాజు, బస్వరాజ్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్‌నాయక్, మాజీ ఎంపీటీసీ పాండప్ప, నర్సప్ప, పోలీస్ రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు గొర్రెలు, మేకలు మృతి



కొడంగల్, ఏప్రిల్ 3 (మేజర్ న్యూస్): పిడుగు పాటుకు 25 గొర్రెలు, మేకలు మృతి చెందాయి. ఈ ఘటన కొడంగల్ మండలంలోని ఖాజఅహ్మద్ పల్లి శివారులో గురువారం సాయంత్రం జరిగింది. బాధిత రైతు పకీరప్ప తెలిపిన వివరాల మేరకు... రోజు మాదిరిగా గొర్రెలు, మేకలను గ్రామ శివారులో మేతకు తీసుకెళ్లగా అకాల వర్షం నేపథ్యంలో ఉరుములు, మెరుపులతో గొర్రెలు, మేకలు చెట్టు కిందకి వెళ్లగా పిడుగు పడటంతో 25 అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ ఘటనలో దాదాపు రూ.3 లక్షల వరకు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు పకీరప్ప కోరాడు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



బొంరాస్‌పేట్, ఏప్రిల్ 3 (మేజర్‌న్యూస్): పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ నాయకుడు పుర్ర వెంకటయ్యయాదవ్ అన్నారు. గురువారం దుద్యాల మండలంలోని పోలెపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నారని తెలిపారు. అదే విధంగా చిలుముల్‌మైలారంలో కాంగ్రెస్ నాయకులు సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలెపల్లి ఎల్లమ్మ ఆలయ చైర్మన్ జయరాములు, ఆర్.రాములు, చంద్రయ్య, శ్రీనివాస్, నర్సిములు యాదవ్, శివరాంనాయక్, రవీందర్‌రెడ్డి, డీలర్‌లు నర్సిములు, మధు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివిన వారికి ఉన్నతమైన ఉద్యోగాలు

★పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏఫ్రిల్ 03)ఃకష్టపడి చదివిన వారికి ఉన్నతమైన ఉద్యోగాలు పొందుతారని పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య అన్నారు. కుల్కచర్ల డిసిసిబి బ్యాంకులో సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్న సురేష్ కు పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఉద్యోగం రావడంతో గురువారం పిఎసిఎస్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని చదవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఈవో బక్కారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కొండయ్య, సిబ్బంది మురళీ, హలీం, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# చక్కని విద్యతో ఉన్నత శిఖరాలు చేరాలి

## శ్రీ హర్ష టెక్నో స్కూల్ లో ఉత్సాహంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు










జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03):శ్రీ హర్ష టెక్నో స్కూల్ లో చదివే విద్యార్థులు చక్కని విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరాలని స్కూల్ చైర్మన్ ఉస్కెమూరి నిరంజన్ విద్యార్థులను దీవించారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ శ్రీ హర్ష టెక్నో స్కూల్ లో బుధవారం రాత్రి గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ వేడుకలలో నర్సరీ నుండి 9వ తరగతి వరకు గల విద్యార్థిని, విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థిని, విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరిని అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక మాజీ కౌన్సిలర్లు కే లక్ష్మీనారాయణ, ప్రశాంతి శ్రీధర్ గౌడ్, బిఆర్ఎస్ యువ నాయకులు యంజాల అర్జున్, సూర్ రెడ్డి జంగారెడ్డి, డాక్టర్ సంతోష్ ఎండి, డాక్టర్ అనంత గుప్తా, ఆదిత్య స్కూల్ డైరెక్టర్ పి సూర్యనారాయణ, నవపేట్ ఆంజనేయులు, ఏ లక్ష్మయ్య గుప్తా, భాస శ్రీనివాసులు, బి గట్టయ్య, రవీందర్ గౌడ్, అశోక్ సాగర్, వి విటలయ్య, పి వివేక్, పి శివ శంకర్, ఎస్ బుచ్చయ్య, బి శ్రీనివాసులు హాజరయ్యి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలను తిలకించి, చిన్నారులకు మెడల్స్ వేసి, సర్టిఫికెట్లు అందించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ. పేదరికంలో ఉంటూ చిన్నతనంలో తాము చదువును అభ్యసించలేదని, నేడు ఏ విద్యార్థి కూడా చదువు కోలేని పరిస్థితిలో ఉండకూడదనే సంకల్పంతో శ్రీ హర్ష టెక్నో స్కూల్ స్థాపించడం జరిగిందన్నారు. శ్రీ హర్ష టెక్నో స్కూల్ లో చదివే విద్యార్థిని, విద్యార్థులకు ఉపాధ్యాయుల ద్వారా చక్కని విద్యను అందిస్తున్నామన్నారు. బాల్యంలోనే బలమైన విద్యా పునాదులు వేయడం ఎంతో ముఖ్యమని, తల్లిదండ్రులు పిల్లల ఆసక్తిని పెంచేలా ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థులకు గొప్ప భవిష్యత్తు అందించేందుకు శ్రీ హర్ష టెక్నో స్కూల్ ఎంతో కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వైస్ చైర్మన్ ఉస్కెమూరి సుజాత, కర్రెస్పాండెంట్ ఉస్కెమూరి శిరీష, స్కూల్ అకాడమిక్ డీన్ వి కృష్ణారెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ వి స్వప్న, వి విష్ణు, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని ఆపాలి

## -చేవెళ్లలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం





చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఏప్రిల్ 3) : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన భూముల వేలంను ప్రభుత్వం వెంటనే ఉపసహరించుకోవాలని బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణేష్, బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అంత్‌రెడ్డి, యువనాయకులు మల్గారి వైభవ్‌రెడ్డి అన్నారు. గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ భూములను విక్రయించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి సీఎం దిష్టిబొమ్మ దగ్దం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..... హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400ఎకరాల భూములను ప్రభుత్వం విక్రయించాలని చూస్తుందని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేయడం కోసం విలువైన భూములను కాపాడేందుకు అతీతంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు శాంతియుతంగా ధర్నా చేస్తుంటే పోలీసులచే లాఠీ చార్జ్ చేయించడం ఎంతవరకు సమంజసమని, రాష్ట్రంలో ఫ్రెండ్లి ఎక్కడ ఉందని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలన దుర్మార్గంగా ఉందని, ప్రజలకు పనికొచ్చే విద్య,వైద్యంపై దృష్టి పెట్టాలని, భూములు కబ్జా చేయడం మానుకోవాలన్నారు. గత ప్రభుత్వం నియో పోలీస్ పేరిట వందల కోట్ల భూముల అమ్మిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అడవులు, చెట్లను నరికి భవిష్యత్‌తరాలను సంపదను నాశనం చేస్తుందని మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి భూముల వేలాన్ని ఉపసంహరించుకోకుంటే బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, నియోజకవర్గం కన్వీనర్ అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి, మండల కన్వీనర్ పత్తి సత్యనారాయణ, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, ఆశోక్, బీజేవైఎం, బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు.

# నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో పన్నుల వసూళ్లల్లో 85 శాతం సాధించడం సంతోషకరం

## -అవార్డు అందుకుంటున్న మున్సిపాలిటీ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి




గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 03): నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో పన్నుల వసూళ్లల్లో 85 శాతం సాధించడం సంతోషంగా ఉందని మున్సిపాలిటీ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. గురువారం నార్సింగి మున్సిపాలిటీలో 85 శాతం ఇంటి పన్ను వసూళ్లు సాధించినందుకు, గత మూడు సంవత్సరాలుగా ఉత్తమ ఫలితాలు సాధించినందుకు రెండు అవార్డులను నార్సింగి మున్సిపాలిటీ దక్కించుకుంది. ఈ మేరకు కార్పోరేషన్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి సీడీఎంఏ శ్రీదేవి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అనంతరం నార్సింగి మున్సిపాలిటీ అభివృద్ధికి మరింత చొరవతో పని చేస్తామని వివరించారు. ఇంకా మున్సిపాలిటీని మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ....? నిర్బంధ పాలన..?



ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవై ప్రణయ్ శంషాబాద్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03) : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సచివాలయం ముట్టడి కార్యక్రమంలో భాగంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె వై ప్రణయ్ ముందస్తు అక్రమ అరెస్టులు చేశారు. ఈ కేవై ప్రణయ్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని వేలం వెయ్యొద్దాన్ని ప్రశ్నిస్తే అరెస్టులా నిర్బంధాన్ని ప్రయోగిస్తూ హక్కులు హరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మా పాలనలో నిర్బంధాలు ఉండవని ప్రగతి భవన్ కంచెలు తీసివేసి ఇప్పుడు ప్రజల మీదనే నిర్బంధాన్ని ప్రయోగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం .హెచ్సీయూ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని యూనివర్సిటీకే కేటాయించాలి. 400 ఎకరాల భూమిని భవిష్యత్తు తరాలకు యూనివర్సిటీ అభివృద్ధి కోసం లేకుండా చేసి వేలకోట్ల రూపాయలకు అమ్మి రాష్ట్ర ఖజానా నింపుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుంది. 400 ఎకరాల భూమిని యూనివర్సిటీ అభివృద్ధి కోసం కేటాయించాలని కోరారు.

# దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఏప్రిల్ 3) : దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కార్తీక్‌రెడ్డి,డీసీఎంఎస్ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, నియోజకవర్గం మాజీ ఇంచార్జీ దేశమోళ్ల ఆంజనేయులు,, బీఆర్ఎస్, బీజేపీ మండల అధ్యక్షులు ప్రభాకర్, అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు వైభవ్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, కుర్వ సంఘం నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా, విముక్తి కోసం దోపిడి పాలన అంతం కోసం, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని తెలిపారు. భూమి కోసం, భూక్తి కోసం తెలంగాణ పీడిత బడుగు బలహీన వర్గాల నిజాం ప్రభుత్వంపై పోరాటం చేసినటువంటి దొడ్డి కొమురయ్యను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధన కోసం కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎన్ను జంగారెడ్డి, చందు, గుడుపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, వంగా శ్రీధర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మహేందర్, తోట చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# పిడుగు పడి గేదె మృతి



## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రైతు.....



శంకర్పల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 3)..... పిడుగు పడి ఓ గేదే మృతి చెందిన సంఘటన శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని సింగపూర్ లో జరిగింది. గురువారం రోజున శంకరపల్లి మున్సిపల్ పరిధిలోని సింగపూర్ కు చెందిన యాబైగూడెం నరసింహారెడ్డి ప్రతిరోజు మాదిరిగానే తనకున్న రెండు గేదెలను మేత కోసం తన పొలానికి తీసుకెళ్లాడు. గురువారం రోజు సుమారుగా మూడు గంటల పాటు కురుస్తున్న వర్షంలో, వర్షం చినుకులు రావడంతో తన పొలంలోని ఓ చెట్టుకు తన రెండు గేదెలను కట్టి, అక్కడే పక్కకు ఉన్న ఓ చెట్టు కింద నిలబడ్డాడు. కాగా ఉరుములు, మెరుపులతో వర్షం కురవడంతో , గేదె ఉన్న స్థలంలోపిడుగు పడడంతో అక్కడ ఉన్న గేదె అక్కడికక్కడే మృతి చెందింది. పక్కనే ఉన్న రైతు నరసింహారెడ్డి కి స్వల్ప గాయాలు అవడంతో శంకర్పల్లిలోని గాయత్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. రైతుకు ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. గాయమైన మరొక గేదెను పశు వైద్యాధికారి చికిత్స చేశారు.

# ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి




శంకరపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 3) తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. శంకర్పల్లి స్థానిక చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పలువురు గురువారం రోజున పూలమాలలు వేసి నివాళులర్పించారు. దొడ్డి కొమరయ్య సేవలను నాయకులు కొనియాడారు. దొడ్డి కొమరయ్యను తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎన్నడూ మరవరని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ రెడ్డి, రాములు గౌడ్, వాసుదేవ్, భయానంద్, సురేష్, ప్రవీణ్, బిక్షపతి, సత్తయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
4 ఏప్రిల్ 2025

# బీజేపీ ఆవిర్భావ దినోత్సవానికి మేడ్చల్ రూరల్ విస్తృత ఏర్పాట్లు

## ★ జమిలి ఎన్నికలపై అవగాహన ★ వాజ్పేయి శతజయంతి వేడుకలకు భారీ ప్రణాళికలు



షామిర్ పేట మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 03)ః మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ సమావేశం తూంకుంట మున్సిపాలిటీలో జరిగింది. సమావేశంలో ఏప్రిల్ 6న బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి బూత్ స్థాయిలో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటడం, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు చేపట్టడం వంటి సేవా కార్యక్రమాలను ప్రోత్సహించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఏప్రిల్ 6న పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి బూత్ స్థాయిలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మొక్కలు నాటడం, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అలాగే, ఒకే దేశం – ఒకే ఎన్నిక (జమిలి ఎన్నికలు)పై అవగాహన కల్పించేందుకు మేధావుల సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. భారతదేశానికి అసాధారణ నాయకత్వం అందించిన మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జి మురళీధర్ గౌడ్, బీజేపీ రూరల్ మాజీ అధ్యక్షుడు పట్లోళ్ల విక్రంరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, శోభ రెడ్డి, గిరిజన మోర్చా జాతీయ నాయకుడు బిక్కు నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అచ్చిని నర్సింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి కూరపాటి విజయ్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్, వివిధ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం, జిల్లా ఇంచార్జి మురళీధర్ గౌడ్ ను, అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ శాలువాతో సన్మానించారు.

# సన్నబియ్యం పంపిణీపై అదనపు కలెక్టర్ల పర్యవేక్షణ...

## ★ సవ్యంగా కొనసాగుతున్న పంపిణీ ★ డీలర్లకు కీలక సూచనలు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03)ః ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సన్నబియ్యం పథకం సమర్థవంతంగా కొనసాగుతున్నట్లు అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డి లు తెలిపారు. మేడ్చల్ జిల్లాలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, పంపిణీ విధానం, నాణ్యతను పర్యవేక్షించారు. గ్రామాల్లో పరిశీలనకీసర, మేడ్చల్ మండలాల్లో చీర్యాల్, అత్వెల్లి గ్రామాల్లోని చౌక ధరల దుకాణాలను సందర్శించి, బియ్యం నిల్వలు, పంపిణీ విధానం, లబ్ధిదారుల అభిప్రాయాలను స్వయంగా తెలుసుకున్నారు. పథకం అమలు సజావుగా జరుగుతోందని అన్నారు.

డీలర్లకు మార్గదర్శక సూచనలు:పంపిణీ విధానం మరింత పారదర్శకంగా కొనసాగించాలి. లబ్ధిదారులకు తగిన నాణ్యమైన బియ్యం అందించాలి. సమయానికి సరఫరా పూర్తయ్యేలా చూడాలి. ప్రభుత్వ లక్ష్యం – సమర్థమైన పంపిణీపేద ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అదనపు కలెక్టర్లు పేర్కొన్నారు. పంపిణీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రజలు తమకు ఏదైనా ఇబ్బందులు ఎదురైతే, అధికారులకు తెలియజేయాలని సూచించారు. పథకాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు

# తూంకుంట మున్సిపాలిటికీ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు

## ★ అభివృద్ధిలో ముందంజ ★ ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్న మున్సిపల్ కమిషనర్: వెంకట గోపాల్




షామిర్ పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03)ః హైదరాబాద్లోని మర్రి చెన్నా రెడ్డి మానవ అభివృద్ధి సంస్థ వేదికగా జరిగిన తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కమిషనర్ల సమావేశంలో, తూంకుంట మున్సిపాలిటీ కీలక గుర్తింపు పొందింది. మున్సిపల్ కమిషనర్ ఆర్. వెంకట గోపాల్ ప్రతిష్టాత్మక అవార్డులను స్వీకరించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి 85% పైగా ఇంటి పన్నులు వసూలు చేసినందుకు, తూంకుంట మున్సిపాలిటీ అచీవర్ అవార్డ్ ను అందుకుంది. అదేవిధంగా, 2023-24 - 2024-25 ఆర్థిక సంవత్సరాల్లో నిరంతరంగా 85% పైగా ఇంటి పన్నులు వసూలు చేసినందుకు, కన్సిస్టెంట్ అచీవర్ అవార్డును కూడా పొందింది. ఈ ప్రతిష్టాత్మక పురస్కారాలను తెలంగాణ రాష్ట్ర కమిషనర్ మరియు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డాక్టర్ టి.కె. శ్రీదేవి, ఐ.ఎ.ఎస్. అందజేశారు. మున్సిపల్ కమిషనర్ ఆర్. వెంకట గోపాల్ ఈ పురస్కారాలను గర్వంగా స్వీకరించారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి – మున్సిపల్ కమిషనర్ఈ సందర్భంగా ఆర్. వెంకట గోపాల్ మాట్లాడుతూ, ఇంటి పన్ను వసూళ్లలో ఈ ఘనత సాధించడం మున్సిపాలిటీ అధికారుల కృషి, ప్రజల సహకార ఫలితమని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారం కీలకం అని, అందరూ పన్నులను సమయానికి చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ పురస్కారాలు తూంకుంట మున్సిపాలిటికి గర్వకారణమని, మరింత అభివృద్ధి దిశగా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ వీరుడు దొడ్డి కొమురయ్య : కురుమ సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.నాగప్ప

కొడంగల్, ఏప్రిల్ 3 (మేజర్న్యూస్): తెలంగాణ రైతాంగ సాయుధ వీరుడు దొడ్డి కొమురయ్య అని కురుమ సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.నాగప్ప అన్నారు. గురువారం దొడ్డి కొమురయ్య 98వ జయంతి సందర్భంగా కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో కురుమ సంఘం నాయకులతో కలిసి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ స్వాములు, దొరల అరాచకాల నుంచి ప్రజలను విముక్తి చేసేందుకు వీరోచితమైన పోరాటం చేసిన మహనీయుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు దస్తప్ప, మధు, పరమేశ్, నర్మద, కె.రాములు, కిష్టప్ప, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేసిన తుంకి రమేష్



శామీర్పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03)ః శామీర్పేట మండలం మజీద్పూర్ గ్రామానికి చెందిన తుంకి బాలమ్మ, గొట్టి ముక్కల ఎల్లయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న శామీర్పేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్ గురువారం ఆయా కుటుంబాలను పరామర్శించి, వారి అంత్యక్రియల ఖర్చుల కోసం రూ. 10,000 చొప్పున ఆర్థిక సహాయాన్ని తన సొంత ఖర్చుతో అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కోడూరు నర్మదా, యూత్ కాంగ్రెస్ నాయకులు కుడుముల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. తుంకి రమేష్ చేసిన ఈ సహాయం బాధిత కుటుంబాలకు కొంత ఉపశమనం కలిగించింది. ప్రజా సేవలో ఆయన చూపిన స్పందన అందరి ప్రశంసలకు పాత్రమైంది.

## చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

### మాజీ సర్పంచ్ జాం రవి




శామిర్ పేట, మేజర్ న్యూస్, (ఏప్రిల్ 03);వేసవి దాహార్తిని తీర్చే చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం మూడు చింతలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జాం రవి, మాజీ ఉపసర్పంచ్ వంగా వెంకటరమణ రెడ్డి అన్నారు. గురువారం మూడుచింతలపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన దాసరి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో తన వ్యవసాయ క్షేత్రం వద్ద గ్రామస్తులతో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... వేసవి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన మధుసూదన్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాసుల బాలరాజు, కీసరి నర్సింహులు, తూము శ్రీశైలం, బూర్గు నరసింహులు, మాడమైన సత్యనారాయణ, రాంపల్లి హరి బాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దేముల్లో మహిళ హత్య సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ నారాయణరెడ్డి



పెద్దేముల్ , మేజర్న్యూస్(ఏప్రిల్ 03)ః ఈ నెల 2 పెద్దేముల్ గ్రామ సమీపంలోని కోటపల్లి ప్రాజెక్టు కాలువలో అనుమానస్పదంతో మృతి చెందిన మహిళ హత్య స్థలాన్ని గురువారం జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి పరిశీలించారు. సంఘటన స్థలం వద్ద లభించిన ప్రాథమిక ఆధారాలను , సంఘటన స్థలాన్ని క్షుణంగా గమనించారు. ఈ సందర్భంగా దర్యాప్తు పురోగతి గురించి తాండూరు డీఎస్పీ బాలకృష్ణరెడ్డి, తాండూరు రూరల్ సీఐ నగేష్, పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్రెడ్డితో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ దీనిపై సమగ్ర విచారణ జరుపుతామని, ప్రాథమికంగా మృత్యురాలిని గుర్తించడంపై దృష్టి సారించినట్లు చెప్పారు. నిందితులను వీలైనంగ త్వరగా గుర్తించి , పట్టుకోవడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందు కోసం ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. దర్యాప్తును వేగవంతం చేయాలన్నారు. . కర్నాటక సరిహద్దులో ఉన్న పోలీస్ స్టేషన్లకు జరిగిన సంఘటన విషయాన్ని సమాచారం అందచేయాలని ఆదేశించినట్లు సమాచారం. త్వరలో నేరస్థులను పట్టుకునేల చుడాలని తెలియచేశారు.

# జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్ సేవలను కొనియాడిన మాజీ మంత్రి

## ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్, సతీమణీ శారద, కుమారుడిని సత్కరించిన హరీష్‌రావు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 03): ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టి కడుపు నింపడం మొదలు పేదింటి ఆడబిడ్డల పెళ్ళిలకు మేనమామ కానుకనందిస్తూనే ఆపదలో ఉన్న పేదలకు అండగా నిలుస్తున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలను మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కొనియాడారు. ఈమేరకు గురువారం కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామంలో గత ఏడాది రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మాణం పూర్తిచేసిన ఇంటిని హరీష్ రావు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు రేవంత్ రెడ్డి కూలగొట్టుడు తప్ప కట్టుడు తెల్వని ఏకైక సీఎం అన్నారు. ఆరు గ్యారెంటీలు కాదు అరగారంటీలు కూడా నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వమని, దమ్ముంటే కాంగ్రెస్ మంత్రులు, ముఖ్యమంత్రి బందోబస్తు లేకుండా ప్రజల్లో తిరగాలని సవాల్ విసిరారు. ట్రస్టు చైర్మన్, మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పేద ప్రజలకు తన ట్రస్టు ద్వారా చేస్తున్న సేవలను కొని ఆడారు. మున్ముందు తన ట్రస్ట్ పేద ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని సూచించారు. అనంతరం చరికొండ గ్రామ పంచాయతీ పరిధిలో బోయిన్ గుట్ట తండాలో సేవాలాల్ మహారాజ్, అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం సభలో పాల్గొన్న హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు జరిగారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నంతకాలం అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే హరిగోశలు పడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో అరహామీ కూడా నెరవేర్చలేదని పండిపడ్డారు. తెలంగాణ ప్రజలను అనేక హరిగోశలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలో తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధిగా పనిచేస్తే ఇన్ని సమస్యలు ఎందుకు ఉంటాయని పైరయ్యారు. ప్రజా పాలనను గాలికి వదిలి తన కుటుంబ ఆదాయాన్ని పెంచుకుంటున్నాడని సూచించారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి బందోబస్తు లేకుండా బోయిన గుట్ట తండకు రావాలని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి సర్కార్ ది మాయ మాటలు తప్ప చేతలు ఒక్కటి లేదని అన్నారు. ప్రజలను మోసం చేసింది కాకుండా చివరికి దేవుళ్ళను కూడా ఒట్టేసి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంపాల్ నాయక్ మాజీ జడ్‌పిటిసిలు ఉప్పల వెంకటేష్, విజితా రెడ్డి, మాజీ ఎంపీపీలు మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు ప్రజా ప్రతినిధులు, బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండ

★ సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



పూడూర్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03)ః ప్రతి పేదవాడికి కడుపు నింకెందుకే ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించడం జరిగింది. అనంతరం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసి సీసీ రోడ్డు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్యారెంటీలతోపాటు ప్రతి పేదవాడికి కడుపు నింపే కన్నబియాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి సన్న బియ్యం అందించాలని అధికారులకు సూచించారు రాష్ట్రవ్యాప్తంగా 3 కోట్ల 10 లక్షల మంది లబ్ధిదారులకు సన్నబియాని పంపిణీ చేస్తున్నట్లు సూచించారు. ప్రభుత్వము ఏర్పడిన 15 నెలల్లోనే పేదలందరికీ రేషన్ కార్డులు రెండు లక్షల రుణమాఫీ మహిళలకు ఉచిత బస్సు రైతుబంధు రైతు బీమా కల్యాణ లక్ష్మి గ్రామీణ ప్రాంతాలలో సిసి రోడ్లు మురుగు కాలువ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి తోనే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం, మాజీ సొసైటీ చైర్మన్ లు రఘునాథ్ రెడ్డి, నరసింహారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి, పెంటయ్య, డిసిసి జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, అజీమ్ పటేల్, మాజీ సర్పంచ్ విష్ణు వర్ధన్ రెడ్డి ,ఎంపీటీసీ హారీఫ్ ఖాన్, తాసిల్దార్ భరత్, ఎంపీడీవో పాండు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిముందు పార్కు చేసిన బైక్ చోరి

మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 03)ః మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిదిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఘటికేసర్ మండలం ప్రతాప్ సింగారం గ్రామానికి చెందిన మెరుగు రమేష్ గౌడ్ బుధవారం రాత్రి తన ద్విచక్రవాహణాన్ని తమ ఇంటి ముందు పార్కు చేశాడు. మరుసటి రోజు ఉదయం చూసేసరికి బైక్ కనిపించలేదు దీంతో బైక్ దొంగతనానికి గురైదని తెలుసుకున్న బాదితుడు మేడిపల్లి పోలీసులకు పిర్యాదు చేశాడు ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సన్న బియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోయే పథకం

పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి





దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 03)ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని దోమ మండల పరిధిలో ని బొంపల్లి, దిర్సంపల్లి గ్రామాలలో గురువారం స్థానిక నాయకులతో కలిసి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మ గౌరవ పథకమని,చరిత్రలో నిలిచిపోయే పథకమని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో నాణ్యత లేని దొడ్డు బియ్యం ఇవ్వడంతో ప్రజలు వాటిని పెద్దగా ఉపయోగించుకోలేదని, బియ్యం తీసుకున్న వెంటనే పక్క దుకాణాల్లో అమ్ముకున్న పరిస్థితి ఉండడంతో ఉచిత బియ్యం ఇతర రాష్ట్రాలకు అక్రమంగా ఎగుమతి చేశారన్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం అందిస్తోందని చెప్పారు. రేషన్ ద్వారా తీసుకున్న బియ్యాన్ని ప్రజలు ఉపయోగించుకుంటే అక్రమ రవాణాను పూర్తిగా అరికట్ట వచ్చాన్నారు. పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం యువత ఉపాధి కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే ఈ దరఖాస్తు గడువును ఏప్రిల్ 14 వరకు పొడిగించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి,నార్మాక్స్ డైరెక్టర్ నరసింహారెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు రాములు నాయక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాంత కుమార్,తాసిల్దార్ పురుషోత్తం, ఉప తాహశిల్దార్ నరసింహులు,మండల అభివృద్ధి అధికారి గ్యామా నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయుబ్, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాఘవేందర్ రెడ్డి,అంతిరెడ్డి, మాజీ సర్పంచ్ సురేష్, జిల్లా అధికార ప్రతినిధి రమేష్ గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ జాకటి వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ రాజేష్ రెడ్డి, రాములు,అధికారులు,ప్రజా ప్రతినిధులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సన్నబియ్యం చారిత్రాత్మక నిర్ణయం

★ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

★ ఆగపల్లిలో లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ



మంచాల, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03) : రాష్ట్రంలోని తెల్లరేషన్ కార్డు కలిగిన పేదలకు సన్నబియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని ఆగపల్లి గ్రామంలో గురువారం లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజలు సైతం సంపన్నుల వలే కడుపునిండా భోజనం చేయాలనే మంచి ఉద్దేశ్యంతో ప్రభుత్వం సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిందన్నారు. పేదలకు సన్నబియ్యం పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల రాజు, పార్టీ మండల ఉపాధ్యక్షులు బద్దుల బాలయ్య , జిల్లా నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్, గ్రామశాఖ అద్యక్షుడు సావత్ రాజు, దూసరి బాలశివుడు, మార సురేష్, కంబాలపల్లి సాయిలు, కాంగ్రెస్ మహిళా నియోజకవర్గ అద్యక్షులు కల్పన, ఏ బ్లాక్ అద్యక్షులు దూసరి లావణ్య, సేవాదళ్ నియోజకవర్గ ఉపాద్యక్షుడు బద్దుల అజయ్ కుమార్, గ్రామశాఖ ఉపాద్యక్షులు పల్లె అనిల్ కుమార్, నాయకులు కంబాలపల్లి అంజయ్య, బాబు, బచ్చలకూర విష్ణువర్ధన్, వినీల్, సావత్ శివ, మంగళ్‌పల్లి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# లార్డ్స్ పాఠశాలలో వైభవంగా క్రీడో కార్యక్రమం




బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 03): మల్లాపూర్ లోని లార్డ్స్ పాఠశాలలో క్రీడో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మల్లాపూర్ లార్డ్స్ పాఠశాలలో ప్రాథమిక విద్యార్థులతో ప్రత్యేక శిబిరాన్ని క్రీడో కార్యక్రమాన్ని పాఠశాల యజమాన్యం ఆధ్వర్యంలో జరిగిన పేరెంట్ ఎంగేజ్మెంట్ ప్రోగ్రామ్లో ప్రీ ప్రైమరీ విద్యార్థులు చేసిన ప్రయోగాలు ప్రదర్శనలు చూపర్లను విశేషంగా ఆకట్టుకున్నాయి. పాఠశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ప్రీ ప్రైమరీ విద్యార్థులకు చిన్ననాటి నుండి చదువు మీద సంపూర్ణ అవగాహన ఆసక్తి కలగజేస్తే ఆ విద్య నిరంతరం ఎదుగుతుందని అట్టి విద్యను మరిచిపోవడం జరగదని అన్నారు. అందుకే లార్డ్స్ విద్యాసంస్థ ప్రీ ప్రైమరీ చిన్నారులకు వినూత్న విద్యా విధానాన్ని క్రీడో అవలంబిస్తుందని తెలిపారు. పేరెంట్స్ మాట్లాడుతూ... నేర్పే చదువు చూస్తే పిల్లల భవిష్యత్తు మీద సంపూర్ణ నమ్మకం ఉంటుందని అన్నారు. డైరెక్టర్ సిద్దాల శ్రీలత డీన్ సతీష్, ప్రిన్సిపల్ కొండలరావు, ఇన్చార్జి శేఖర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో ధ్వజారోవాణం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 03): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 20వ డివిజన్ అన్నపూర్ణ కాలనీ శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ధ్వజస్తంభ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేషన్ మాజీ మేయర్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నరసింహారెడ్డి హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఎంసి కార్పొరేటర్లు పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు,ఆలయ కమిటీ సభ్యులు కాలనీవాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.